Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 42

గురువారం
జూలై,20,2023

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బీసీ నాయకుల జోలికి వస్తే..

### కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీలోని బీసీ ప్రజాప్రతినిధులపై వ్యక్తిగతంగా, కించపరిచే విధంగా ఆరోపణలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వైఖరిపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. బీసీ నాయకుల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలలో ఎదుగుతున్న నాయకత్వాన్ని చులకన చేస్తూ బరితెగించి అహంకారంతో కొంతమంది నాయకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. బీసీల జోలికొస్తే బీసీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. బీసీలను అణిచివేయాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు. తమ ఓట్లతో గెలిచి.. తమనే టార్గెట్ చేస్తున్నారు. బీసీ నాయకులను టార్గెట్ చేసే వారి విషయంలో త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. బీసీ కులాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగడుతామన్నారు. గడపగడపకు వెళ్లి బీసీలపై కాంగ్రెస్ చేస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతామని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.



### చాందీ కోసం చర్చిలో

## ప్రత్యేక సమాధి..

### ఆర్టీసీ బస్సులో మాజీ సీఎం పార్థీవదేహం తరలింపు

కొట్టాయం: కేరళ మాజీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఊమెన్ చాందీ మంగళవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. అయితే ఆయన పార్థీ వదేహాన్ని పుత్తుపల్లిలో ఉన్న సెయింట్ జార్జ్ చర్చి ప్రాంగణంలో సమాధి చేయ నున్నారు. పుత్తుపల్లి నియోజకవర్గం నుంచే చాందీ 12 సార్లు సార్లు విజ యం సాధించారు. ప్రత్యేకమైన సమాధి ని ఆ చర్చి వద్ద నిర్మిస్తున్నారు. సాధారణంగా ఆ చర్చి పూజారుల్ని సమాధి చేసే ప్రాంతంలో చాందీ కోసం సమా ధిని సిద్ధం చేస్తున్నారు. నిజానికి ఊమెన్ చాందీ కుటుంబీకుల కోసం చర్చి శ్మశానవాటికలో స్థలం ఉన్నా.. ఆయన కోసం ప్రత్యేకమైన సమాధిని నిర్మిస్తు న్నట్లు ఆ చర్చి ఫాదర్ డాక్టర్ వర్గీస్ వర్గీస్ తెలిపారు. స్పెషల్ టూంబ్‌ను కట్టాలని చర్చి కమిటీ నిర్ణయించిందన్నారు. ఇక ఊమన్ చాందీ పార్థీవదే హాన్ని.. గతంలో ఆయన ప్రయాణిం చిన ఆర్టీసీ బస్సులోనే తీసుకెళ్తున్నారు. కేరళ రాష్ట్ర రవాణాశాఖకు చెందిన బస్సును .. చాందీ అంతిమయాత్ర కో సం స్వర్గపురి వాహనంగా మార్చేశారు.

తిరువనంతపురం నుంచి కొట్టాయం వరకు చాందీ భౌతికకాయాన్ని తరలిస్త న్నారు. తిరువనంతపురంలోని పప్పాన ంకోడ్ డిపోకు చెందిన బస్సులో గతంలో చాందీ ప్రయాణించారు. ఆ సమ యంలో ఆయన ఆ బస్సు కండెక్టర్‌తో ముచ్చటించారు. 2016, జూలై 29వ తేదీన ఆయన ప్రయాణించిన బస్సులో నే.. ఇప్పుడు ఆయన పార్థీవ దేహాన్ని తీసుకెళ్తున్నట్లు ఫేస్‌బుక్ పేజీలో తెలి పారు. 79 ఏళ్ల చాందీ కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ బెంగళూరులో చికిత్స పొందుతున్నారు.

### రాష్ట్రంలో ఊపందుకున్న

## వర్షాలు...

### ప్రాజెక్టుల్లోకి భారీగా వరద



హైదరాబాద్

వర్షాలు ఊపందుకోవడంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చిచేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలతో నిర్మల్ జిల్లా లోని కడెం ప్రాజెక్టుకు 4280 క్యూసెక్కుల వరద వస్తున్నది. జలాశయంలో ప్రస్తుతం 689.42 అడుగుల వద్ద నీటిమట్టం ఉండగా పూర్తి స్థాయి నీటి మట్టం 700 అడుగులు. ఇక స్వర్ణ ప్రాజెక్టుకు 890 క్యూసెక్కుల వరద వస్తుండటంతో 1164 అడుగులకు నీటిమట్టం చేరింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 1189 అడుగులుగా ఉంది. భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగు తున్నది. ఎగువ నుంచి 1500 క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా, ప్రస్తుతం 1388.32 అడుగుల వద్ద ఉన్నది. నిజామా బాద్ జిల్లా మాధ వ్‌నగర్‌లో వరద ప్రవాహానికి బ్రిడ్జి కొట్టుకుపో యింది. దీంతో నిజామాబాద్-డిచ్‌పల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయా యి. అధికారులు వాహనాలను బైపాస్ రోడ్డు మీదుగా మళ్లిస్తు న్నారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో కాళేశ్వరం పుష్కర ఘాట్ వద్ద గోదావరి నీటిమ ట్టం క్రమంగా పెరుగుతు న్నది. ఎగువన భారీ వర్షాలతో ప్రస్తుతం 8.25 మీటర్ల ఎత్తులో నది పరుగులుపె డుతున్నది. ఛత్తీస్‌గఢ్‌లో వర్షాల వల్ల ములుగు జిల్లాలోని పాలెం వాగు ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది.



దీంతో అధికారులు 4 గేట్లు ఎత్తి 6750 క్యూసెక్కుల నీ టిని దిగువకు వదులుతున్నారు.ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. దీంతో 21 గేట్లు ఎత్తి 49,244 క్యూసెక్కుల నీటిని అధికారులు గోదావరి నదిలోకి విడుదల చేశారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నది. ప్రస్తుతం 26.7 అడుగుల వద్ద ప్రవహిస్తున్నది. నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర జలవనరుల శాఖ హెచ్చరించింది సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకి వరద కొనసాగుతున్నది. సింగూరు ప్రాజెక్టుకు ప్రస్తుతం 2847 క్యూసెక్కుల వరద వస్తుండగా, 405 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తున్నది. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు. ప్రస్తుతం 18.640 టీఎంసీలకు చేరుకున్నది.



### ఉత్తరాదిలో మళ్లీ

## వరదబీభత్సం

న్యూఢిల్లీ, : వరద ముప్పు నుంచి ఇప్పుడి ప్పుడే తేరుకుంటున్న ఉత్తరాదిని మళ్లీ భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హిమాచ ల్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో రెయిన్ అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక పోటెత్తిన వరదతో ప్రమాదస్థాయిని మించి ప్రవహించిన యమునా నదిలో నీటి ప్రవాహం ఇటీవల కొద్దిగా తగ్గుముఖం పట్టడంతో అందరూ ఊపిరిపీ ల్చుకున్నారు. అయితే తాజా వరదలతో మరోమారు యమునానది పోటెత్తింది. పొరుగు రాష్ట్రాల్లో వర్షాలతో యమునా నది మళ్లీ 205.48 మీటర్ల నీటి ప్రవాహానికి చేరుకుని ప్రమాద స్థాయిని మించి ఉప్పొంగుతోంది. గతవారం భారీ వర్షాలతో పాటు హరియాణలోని హథిన్‌కుంద్ బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయడంతో యమునా నది ఏకంగా 205.33 మీటర్ల ప్రమాదస్థా యిని మించి ప్రవహించింది.

### ప్రాణాలైనా అర్పిస్తాం కానీ..

## ఆత్మగౌరవాన్ని వదులుకోం...

### బీసీ సమాజానికి కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలి: మంత్రి గంగుల



హైదరాబాద్: ప్రాణాలైనా అర్పిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోమని, వెనుకబడిన వర్గాలను రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా సమానత్వాన్నితీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశంలో మంత్రి గంగుల పాల్గొని మాట్లాడారు. సమాజంలో 56% ఉన్న బీసీ జనాభాను, వెనుకబడిన వర్గాల నేతలను టార్గెట్ చేసుకొని కాంగ్రెస్ నేతలు తిట్టడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ అధినాయకత్వం విధానం కూడా వెనుకబడిన వర్గాలను దూషించడమేనా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లోని బీసీ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### కూలీలతో కలిసి నాట్లు వేసిన..

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్: ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఎప్పుడూ ముందే ఉంటారు. అధికారిక కార్యక్రమాలతో బిజీ ఉన్నా సామాన్యులతో కలిసిపోతారు. తాజాగా జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామంలో మహిళా కూలీలతో కలసి నాట్లు వేసి కూలీలను ఉత్సాహపరిచారు. మహిళా కూలీలు పాట పాడగా వారితో కలిసి కొద్దిసేపు ఎమ్మెల్యే గొంతు కలిపారు.

అనంతరం సా గు సమస్యల గు రించి అడిగి తెలుసుకున్నారు. కరెంట్, ఎరువులు సకాలంలో అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే హెూదాను పక్కనపెట్టి తమ సమానంగా నాటు వేసిన పద్మాదేవేందర్‌రెడ్డి పనితనానికి కులీలు మురిసిపోయారు.

### ప్రజానాడి




### బీసీలను అవమానిస్తే

## కాంగ్రెస్ ఖేల్ ఖతం

- మంత్రి తలసాని



హైదరాబాద్ :

రాజకీయాల్లో విమర్శలు సహజం. విషయ పరంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో భాగమే. కానీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దూషణలకు దిగడం మంచి పద్ధతి కాదని మంత్రి తలసాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్, బీసీ నేతలను లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న నేపథ్యం లో బుధవారం మంత్రి తలసాని నివాసంలో బీసీ మంత్రులు గం గుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ..ఇటీవల ప్రెస్ మీట్లు పెట్టీ కాంగ్రెస్ నేతలు బీసీ నాయకులను తిడుతున్నారు. మా బీసీ నాయకులకు ఫోన్లు చేసి బెదిరింపులకు దిగుతున్నారు. వెనుకబ డిన వర్గాల నాయకులు, కార్యకర్తల మీద విమర్శలు చేస్తే ఇక ఊరు కోమన్నారు. వాళ్లలాగా మేం పది పార్టీల్లో తిరిగి రాలేదన్నారు.

## కాలం కాకపోయినా..

### రెండు పంటలు పండే నీళ్లున్నవి : మంత్రి హరీశ్



సిద్ధిపేట

కాలం కాకపోయినా.. రెండు పంటలు పండే నీళ్లు మన దగ్గర ఉన్నాయని రైతులకు ఆర్థిక మంత్రి హరీశ్‌రావు భరోసానిచ్చారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధిపేట రూరల్ మండలం రాఘవాపూర్ రైతు వేదికలో ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఒక గంట కరెంట్‌తో ఒక గుంట భూమి కూడా తడవదని రైతులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలివి లేని మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎప్పుడో దొంగ రాత్రి కరెంట్ ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎన్నో కష్టాలు పడ్డారు. దొంగ రాత్రి కరెంట్ ఇస్తే.. ఆ సమయంలో బావుల వద్దకు వెళ్లి పాము కాట్లకు రైతులు ఎందరో బలయ్యారు. కరెంట్ షాక్‌లతో కూడా రైతులు చనిపోయారని మంత్రి గుర్తు చేశారు. ఒక విద్యుత్ కనెక్షన్ మీద ప్రభుత్వం రూ.25వేలు ఖర్చు చేస్తుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఏడాదికి రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రైతుబంధు కింద రూ.14వేల కోట్లుఇస్తున్నామని తెలిపారు. గోడౌన్లు ఇంకామిగతా వాటికి రూ. 6కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు వారసుడే రేవంత్ రెడ్డిఅని హరీశ్‌రావుధ్వ జమెత్తారు. వ్యవసాయం దండగ అని.. ఐటీ కంపెనీలు పెంచండి అని బాబు అన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం కెసిఆర్





**ఇబ్రహీంపట్నం జూలై 19 (ప్రజామంటలు):**
బీఆర్ఎస్ పార్టీ అధి కారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ అన్నారు. విద్యుత్ విషయంపై పీసీసీ అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూరు గ్రామ రైతువేదికలో రైతుసదస్సు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్ద కాలం పాలించినా రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, గ్రామ సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజి వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డెక్కితే చట్టపరమైన చర్యలు

### - బుగ్గారం ఎస్సై సందీప్



**బుగ్గారం జూలై 19 (ప్రజామంటలు):**
పొలాలు దున్నే ట్రాక్టర్లు కేజి వీల్స్ తో రోడ్లెక్కితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై సందీప్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల ట్రాక్టర్ యజమానులు, రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్లు చెడిపోకుండా చూడాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో ట్రాక్టర్లు రోడ్లు ఎక్కాల్సి వస్తే కేజి వీల్స్ తో రోడ్లు చెడిపోకుండా పట్టీలు అమర్చుకోవాలని సూచించారు. లేదంటే పొలాల్లోనే కేజి వీల్స్ ట్రాక్టర్లకు బిగించు కోవాలని తెలిపారు. కేజివీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపై కనిపిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే డ్రైవర్లు తగిన లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాక్టర్ల కు ఇన్సూరెన్స్, పిట్నేస్, పర్మిట్, టాక్సీ చెల్లింపు ఇతరత్రా పత్రాలు అన్నీ కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు ఇందుకు సహకరించాలని ఎస్సై సందీప్ కోరారు.

## ఆసియా, గల్ఫ్ దేశాల సమావేశానికి మంద భీంరెడ్డి

### - మలేషియా వేదికగా వలస కార్మికుల సామాజిక రక్షణపై చర్చ

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
వలస కార్మికుల సామాజిక రక్షణ అనే అంశంపై ఈనెల 24, 25 రెండు రోజులపాటు మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో జరిగే బహుళ దేశాల ప్రాంతీయ సమావేశానికి గల్ఫ్ వలసల నిపుణుడు మంద భీంరెడ్డికి ఆహ్వానం అందింది. ఫిలిప్పీన్ కేంద్రంగా పనిచేసే



మైగ్రెంట్ ఫోరమ్ ఇన్ ఏసియా అనే సంస్థ, మలేషియా కేంద్రంగా పనిచేసే అవర్ జర్నీ అనే సంస్థ కలిసి ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా, గల్ఫ్ మధ్యప్రాచ్య దేశాల ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహిస్తున్నది. ఈ సమావేశం వలస కార్మికులకు అందుబాటులో ఉన్న ప్రస్తుత సామాజిక రక్షణ కార్యక్రమాలపై ఆసియా, గల్ఫ్ మధ్యప్రాచ్య దేశాల మధ్య బహుళ దేశాల ప్రాంతీయ చర్చ జరిపి తగిన సూచనలు చేస్తుంది. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉన్న అంతరాలు (గ్యాప్స్) ను గమనించి మరింత పటిష్టమైన కార్యక్రమాల కోసం సిఫార్సు చేస్తారు. కొలంబో ప్రాసెస్ (కార్మికులను విదేశాలకు ఉద్యోగానికి పంపే 11 సభ్య దేశాల కూటమి), ఆసియాన్ (ఆగ్నేయాసియాలో 10 సభ్య దేశాల కూటమి) జిఎఫ్ఎండీ (వలసలు, అభివృద్ధి పై ప్రపంచ వేదిక) లాంటి దేశాల కూటములు, వివిధ ప్రభుత్వాల ఉమ్మడి వేదికలపై సామాజిక రక్షణ గురించి విషయానుకూల వాదనల వ్యూహాలను ఖరారు చేయడం గురించి చర్చిస్తారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై భారాస నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్



**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
రూరల్ మండల పొలాస గ్రామంలో రైతు వేదిక వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ.....కరాబైన కరెంట్ మోటార్ లు,కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ లకు పెటెంట్ హక్కు కాంగ్రెస్ ది. గతంలో దొంగ చాటుగా గేట్లు ఎత్తి గ్రామాల మధ్య గొడవలకు కారణం అయిన కాంగ్రెస్ కావాలా...24 గంటల కరెంట్ ఇచ్చే కేసిఆర్ కావాలా... పొలాస క్లస్టర్ లో 23 కోట్ల 84 లక్షలు రైతు బందు ద్వారా ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ అయింది. పలు కారణాలతో చనిపోయిన రైతుల కుటుంబాలకు 2.5 కోట్లు రైతు భీమా పోలాస క్లస్టర్ గ్రామాల్లో రైతుల కుటుంబాల ఖాతాల్లో జమ అయ్యాయి. కరెంట్ సరఫరాపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం. అంతకుముందు గతంలో తెలంగాణ కి ముందు కాంగ్రెస్ అధికారం లో ఉన్నపుడు ఎన్ని గంటలు కరెంట్ ఇచ్చారు, పంట సాగు విస్తీర్ణం, కాలిపోయిన కరెంట్ మోటార్ లు ట్రాన్స్ ఫార్మర్ లు, కరెంట్ షాక్ తో చనిపోయిన రైతుల, రాత్రిళ్ళు రైతుల భాధలు పై సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. సంచుల మీద కునోని రైస్ మిల్లులు ధాన్యం కటింగ్ పై మాట్లాడడం కాదు. రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులు లేక ముందే పోలాస, చల్ గల్ ఫామ్ లు ఏర్పాటు చేశారు. జిల్లాలలో 2014 లో 2 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండితే 2023 లో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. ప్రతి పండగ కు,ఫంక్షన్ కి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పై చర్చ జరగాలి. గతంలో వ్యక్తి చనిపోతే కరెంట్ కోసం ఎదురు చూసే పరిస్తితి నిజం కాదా? పొలాస క్లస్టర్ లో 2014 లో 3134 ఎకరాల్లో పంట సాగు చేస్తే నేడు రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పాలనలో 5098 ఎకరాల్లో పంట సాగు చేయటం జరిగింది అని,1900 ఎకరాలు ఈ ఒక్క క్లస్టర్ లో సాగు విస్తీర్ణం పెరిగింది అని లెక్కలు కూడా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ అవకాశవాధ పార్టీలు రైతులకు మంచి చేసే కేసిఆర్ కావాలా రైతులను ముంచే ప్రతిపక్షాలు కావాలా అని రైతులను ఉద్దేశించి ప్రశ్నించారు. రైతు భాందవుడు కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఇంఛార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్, జిల్లా రైతు బందు సమితి సభ్యులు బాల ముకుందం, పాక్స్ చైర్మెన్ సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు తిరుపతి, ప్రవీణ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు

### - ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్, వీసా మేళాజిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
విదేశాలలో, పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు ఆగస్టు 5వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్ లో మెగా జాబ్, వీసా మేళాను జిల్లా పోలీసు మరియు ఎల్. యం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి సహకారం తో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ జాబ్ అండ్ వీసా మేళాకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ ఎల్. యం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి సహకారం తో ఈ కార్యక్రమం లో నిర్వహించడం జరుగుతుందిని ఏ దులో 100 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్, వీసా మేళా ద్వారా సుమారు 4000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా విదేశాల్లో ఉద్యోగాలు గురించి వివిధ కంపెనీలు రావడం జరుగుతుందని విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకున్న వారికి ఇదొక



మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ యొక్క జాబ్ , వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను తమ తమ స్థానిక పోలీస్ స్టేషన్లో స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటస్వామి, రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.

## సన్మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

### - పొలాస ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

### - అమ్మవారికి 108 రకాల నైవేధ్యాలు సమర్పించిన భక్తులు



**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని 108 శ్రీ చక్రసహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. మణిద్వీప వర్ణనతో మంచి ప్రయోజనాలు కలుగుతాయని, భక్తితో అమ్మవారిని అర్చిస్తే అబీష్టసిద్ధి కలుగుతుందని స్వరూప పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితమాత అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మహిళలు మణిద్వీపవర్ణన పారాయణం భక్తి శ్రద్ధలతో గావించారు. శ్రీచక్రాలకు సుహాసినులు కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ.... సమాజంలో భక్తిభావాన్ని అలవర్చడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయాన్నారు. అమ్మ కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని వేడుకున్నారు. అమ్మవారిని ఏ రూపంలో పూజించినా కార్యసిద్ధి కలుగుతుందని పేర్కొన్నారు. మణిద్వీప వర్ణన చేయడం వల్ల అంతా మంచే జరుగుతుందని స్వరూప అన్నారు. అధిక మాసం సందర్బంగా లలితమాత అమ్మవారికి మహిళలు అధిక వాయినాలు, ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమానంతరం హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిర్మల్ జిల్లాకు చెందిన వనిత శక్తి మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో జిడిగే లక్ష్మీనారాయణ, మార రాజేశం, రమణయ్య, మంత్రి సత్తయ్య, రేగొండ సతీష్, రమేష్ రెడ్డి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చెల్లం సత్తయ్య, నలుమాసు మహేందర్, సుహాసినిలు పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, వుటూరి కళ్యాణి, అర్చన, లక్ష్మీ, సింగం పద్మ, సంధ్య, రజిత, సుజాత, వనజ, ప్రసన్న, అపర్ణతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా...

### - జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

### - అదనపు కలెక్టర్ దివాకర్

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
జూనియర్ పంచాయతి కార్యదర్శుల సర్వీసు క్రమబద్దికరణకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించబడునని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ అన్నారు. మంగళవారం పొద్దు పోయిన తర్వాత కలెక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 281 మంది జూనియర్ పంచాయతి కార్యదర్శులు పనిచేస్తున్నారని, ఇందులో 183 మంది 4 సంవత్సరాల సర్వీసు పూర్తీ చేసుకోవడం జరిగిందని, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జూనియర్ పంచాయతి కార్యదర్శుల సర్వీసు క్రమబద్దికరణకు 8 అంశాలలో వారి పర్ఫార్మెన్స్ ఆధారంగా సర్వీసులను క్రమబద్దికరించడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జూనియర్ పంచాయతి కార్యదర్శుల పనితీరును పరిశీలించేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అధికారి, అటవీ రేంజ్ అధికారి లేదా వ్యవసాయ అధికారుల ద్వారా మండల స్థాయి కమిటీలను వేయడం జరిగిందని తెలిపారు. మౌళిక



సదుపాయాలు, వంద శాతం పన్నుల వసూళ్ళ,
నర్సరీలు, మొక్కల సంరక్షణ, విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ల నెలవారీ వాయిదాల చెల్లింపులు, పది శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగం, ఇంటింటి చెత్త సేకరణ, జనన-మరణ ధ్రువీకరణ పత్రాల నిర్వహణ వంటి
అంశాలలో వంద మార్కులతో పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి నివేదికలను జిల్లా స్థాయి కమిటి పరిశీలన చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతి అధికారి దేవరాజ్, డివిజనల్ పంచాయతి అధికారి, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా ఆసుపత్రిలో సదరం క్యాంపులో 50 మంది హజరయ్యారు. పాల్గొన్న ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ విశ్వనాధ్ నాయక్, ప్రొఫెసర్ వేణుగోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సమీర్, డాక్టర్ ప్రదీప్, ఫిజియోథెరపిస్టు భార్గవి, డిపిఎం వినీత రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు.

## దివంగత పాత్రికేయుడు కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### - అందజేసిన నిషాంత్ కార్తికేయ



**కోరుట్ల టౌన్ జులై 19 (ప్రజామంటలు):**
గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన దిశపాత్రికేయుడు గుండేటి కిరణ్ కుటుంబ సభ్యులను బుధవారం కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ. కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కిరణ్ పాత్రికేయ రంగంలో చాలా సేవలందించాడని ఇంత చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని కానీ నేటి పరిస్థితుల్లో చిన్నపిల్లలు పెద్ద పిల్లలు అనే తేడా లేకుండా అనేకమంది గుండెపోటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇట్టి సమాచారాన్ని నిశాంత్ కార్తికేయకి కోరుట్ల మన ప్రెస్ క్లబ్ నుండి సమాచారం ఇవ్వగా కిరణ్ కుటుంబానికి 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల మన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, మీడియా మిత్రులు ఉరుమండ్ల శ్రీనివాస్, పేడిమల్ల రాజు, ముక్రం మిర్జా, గజం శంకర్, అల్లే సతీష్, గిన్నెల శ్రీకాంత్, శ్రీపాద నర్సయ్య, పిన్నంశెట్టి శ్రీధర్, చిట్యాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సభను విజయవంతం చేయండి

### - పొలాస బ్రాహ్మణ సంఘం పిలుపు



**జగిత్యాల రూరల్ జూలై 19 (ప్రజామంటలు):**
ఈ నెల 23వ తేదీ ఆదివారం హుజురాబాద్ లో జరిగే బ్రాహ్మణ, అర్చక సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా పొలాస బ్రాహ్మణ సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీడీఎన్ అర్చక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారి వారిని కలిసి అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బృహత్తర కార్యక్రమానికి పొలాస బ్రాహ్మణ బంధువులు అందరూ హాజరుకావాలని మన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యతగా ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. తర్వాత బ్రాహ్మణ శంఖరావం వాల్ పోస్టర్, కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పొలాస బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాలేపు రాజేంద్ర ప్రసాద్, శ్యామ్ సుందర్, నారాయణ, రాం గోపాల్ శర్మ భరత్, హరీష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కరెంట్, నీళ్ల గురించి మాట్లాడే

### - నైతిక హక్కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి లేదు

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**సారంగాపూర్ జూలై 19 (ప్రజామంటలు):**
సారంగాపూర్ మండల కోనాపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కోనాపూర్ క్లస్టర్ రైతు వేదిక రైతులతో కలిసి సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి చర్చించి, నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్, సర్పంచుల, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సుధాకర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిదులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో భాగంగా మొక్కల పంపిణీ



**మెట్ పల్లి జులై 19 (ప్రజామంటలు):**
మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ హరితహారం లో భాగంగా మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగిందని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మొక్కలు ప్రతిరోజు పట్టణ 26 వార్డుల ప్రజలకు పంపిణీ ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు పూల మొక్కలు పండ్ల మొక్కలు పత్రి, ఉసిరి, తులసి అదేవిధంగా ఆరోగ్యపరంగా లబ్ధి చేకూర్చే మొక్కలు మొదలగు వాటిని తీసుకెళ్లాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హరితహార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, ధ్యావనపెల్లి రాజారాం, మార్గం హనుమాండ్లు, జియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు పంటలు కావాలా... మూడు గంటలు కావాలా...



**చిల్పూర్ జులై 19 (ప్రజామంటలు):**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్తు పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన రైతు వ్యతిరేక వివాదాస్పద వ్యాఖ్యలపై రైతుల్లో చర్చ జరుగాలనే ఉద్యేశంతో రైతువేధికల నందు రైతు సమావేశాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మండలంలోని లింగంపల్లి గ్రామమంలోని రైతు వేదిక వద్ద "మూడు పంటలు కావాలా...", "మూడు గంటలు కావాలా... " అనే నినాదం పై గ్రామ సర్పంచ్ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి హాజరైన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ు% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వదు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిత బాలరాజు, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, నియోజకవర్గ నాయకులు ఆకుల కుమార్, యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ నాయక్, మండల కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, దిశ కమిటీ సభ్యులు రమేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజన్ బాబు, రంగు హరీష్ మరియు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు కోఆర్డినేటర్లు మరియు ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు ఉన్నారు.

## పలు మండలాల్లోని ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్లు పరిశీలించిన అదనపు కలెక్టర్ దివాకర్



**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, టీవీ సుందరీకరణ, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం రోజున కొడిమ్యాల మండలం హిమ్మత్ రావుపేట, కోరుట్ల మండలం సంగెం, మల్లాపూర్ మండలం న్యూ దాంరాజ్ పల్లి, వాల్గొండ తండా గ్రామ పంచాయతీలను ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీలలోని పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, వైకుంఠ దామలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సారీలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పల్లె ప్రకృతి వనాలలో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు లేని ప్రాంతాలలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. వైకుంఠ ధామాలలో విద్యుత్, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, పూల మొక్కలు నాటాలని, బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో మురికి కాలువలు, రోడ్లను ఎప్పటి కప్పుడు పరిశుభ్ర పనులు చేపట్టాలని అన్నారు. ఇంటింటి తడి-పొడి చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా సేకరించాలని, సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ శేడ్లకు తరలించి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని ఆయన ఆదేశించారు. జూనియర్ పంచయటి కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధీకరణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనితీరును పర్యవేక్షించి క్రమ బద్ధికరణకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి దేవరాజ్, డివిజనల్ పంచాయతి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంద మంది అసదుద్దీన్ లు వచ్చిన యుసిసి అమలును ఆపలేరు

**- శివ సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ**



**హైదరాబాద్ జూలై 19 (ప్రజామంటలు):**
శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసిసి) బిల్లు వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలనీ శాంతియుతంగా ప్రదర్శన కార్యక్రమం ట్యాంక్ బండ్ పైన ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద చేసేందుకు వెళ్ళిన శివ సేన పార్టీ నేతలను 15 మంది అరెస్ట్ చేసి బేగం బజార్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహానికీ పూలదండ వేసి ఉమ్మడి పౌర స్మృతి బిల్లు అమలు చెయ్యాలని ప్రదర్శన చేస్తాం మంటే అనుమతి లేదని పోలీసులు అరెస్ట్ చెయ్యడం పట్ల శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ తీవ్రంగా ఖండించారు. కనీసం మీడియాతో మాట్లాడేందు అవకాశం ఇవ్వకపోవటం ఇదీ అవమానం అంటు అసహనం వ్యక్తం చేశారు. ఎన్ని అరెస్ట్ లు చేసిన మా ఉద్యమం ఉమ్మడి పౌర స్మృతి బిల్లు అమలు పొందే వరకు ఉంటుందని స్పష్టం చేసారు.. ఒకే దేశం ఒకే చట్టం రావాలని ఆనాడే భారత రాజ్యంగా నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ యుసిసి అమలు కోసం కృషి చేసాడని అన్నారు ఉమ్మడి పౌరస్మృతి అమలుతోనే కులం, మతం, వర్గం, స్త్రీ, పురుష భేదాలు లేకుండా సమానమైన హక్కులు ఉంటాయన్నారు. వివాహం, విడాకులు, దత్తత, భరణం, సంరక్షణ, వారసత్యం అందరికీ ఒకే విధంగా దేశం మొత్తం అమలు కావాలంటే యుసిసి తప్ప వెరే దారి ఎక్కడ అంటు ప్రశ్నించారు. స్త్రీ, పురుషులు ఇద్దరు సామానంగా బ్రతకాలన్న తప్పు చేసిన ప్రతీ ఒక్క క్రిమినల్స్ కి సమానంగా ఒకటే శిక్ష పాడాలన్న కేవలం యుసిసి బిల్లుతోనే సాధ్యమనీ తేల్చి చెప్పారు. మూడు ముక్కలు చెప్పి ఎంతమందినైనా పెళ్లిలు చేసుకుంటాం ఇదీ మా ఆచారం, ఇదే మా చట్టం అంటె ఒప్పుకోమంటు అన్నారు. ఒక మతంలో భార్యకు విడాకులు ఇచ్చె వేసులుబాటు లేనే లేదు, కాని భర్తకు సులువుగా విడాకులు దక్కుతాయి ఇదెక్కడి న్యాయమంటు అన్నారు. ఒక మతంలో చనిపోయిన వారికీ తల కొరిమి పెట్టడానికీ మాత్రమే దత్తత పుత్రులకు హక్కు ఉంటుందా.. మరి ఆస్తుల పైన ఎందుకు హక్కు ఉండదంటు అన్నారు. 25, 26 ఆర్టికల్స్ ద్వారా ఎవరి మతాలకు భంగం కలిసే అవకాశం లేదని ఉమ్మడి పౌర స్మృతి బిల్లు అమలు చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్సీ మతంలో విడాకులు తీసుకునే హక్కే లేదు. తలాక్ ఎ బైన్, ముటి, నికాస్ హలాలా, ఇద్దత్ కాలం వీటికీ అర్ధం తెలుసా అసదుద్దిన్ ఓవైసీ, ఫారుఖ్ అబ్దుల్లా అంటూ గాటుగా ప్రశ్నించారు. వంద మంది అసదుద్దిన్ లు వచ్చిన యుసిసి అమలును ఆపలెరని తేల్చి చెప్పారు. యుసిసి అమలు చేస్తే తుఫాన్ వస్తుందని ఫారుఖ్ అబ్దుల్లా అంటున్నారు. జమ్ము కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు విషయంలో సునామీ వస్తేనే ఏం కాలేదు, ఇప్పుడు వచ్చె నీ తుఫాన్ ఎంత అంటు విమర్శించారు. కెసిఆర్ యుసిసి బిల్లును అసదుద్దిన్ ఓవైసీ కి భయపడి వ్యతిరేకిస్తున్నాడంటు విమర్శించారు. యుసిసి వల్ల జరిగే ప్రయోజనాలను వదిలేసి స్వార్ద రాజకీయ ప్రయోజనాల కోసం వ్యతిరేకించడం సరైన పద్దతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఎంఐఎం పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారి యుసిసి ని వ్యతిరేకిస్తున్నారని విమర్శలు చేసారు. ఎదీ ఎమైనా భారత ప్రభుత్వం యుసిసి బిల్లు పెట్టి తీరాలని శివసేన విజప్తి. గతంలో ఎన్నో సార్లు వివిధ కేసులలో కోర్టులు యుసిసి అమలు చెయ్యలనీ అభిప్రాయాలు చెప్పాయని ముఖ్యంగా షా బానో, డెనియన్ లొతీఫ్, జాన్ వల్లమట్టం, సరళా ముద్గల్ కేసులలో యుసిసి అవసరమని స్పష్టంగా తేలిందని అన్నారు. శాంతియుతంగా చేసిన కార్యక్రమంలో పోలిసులు 15 మంది శివసేన పార్టీ నేతలను అరెస్ట్ చేసి కేసు పెట్టడం దురదుష్టకరమనీ అన్నారు. ఈకార్యక్రమంలో శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషన్ మరియు జమాల్పూర్ మహేష్, గౌతం, భూమయ్య, శ్రీనివాస్ గౌడ్, చిరంజీవి, యువసేన రాష్ట్ర నాయకులు గంగాధర్, జంపుల సాయి, లొకేష్, మారుతి, అఖిల్, రవి, కిరణ్, లింగం రాహుల్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# నేడే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**- అల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవి**

**- 1- 2 సంవత్సరాల పిల్లలకు అర (1/2) మాత్ర, 2-19 సంవత్సరాల పిల్లలకు 1 మాత్ర**

**ఇబ్రహీంపట్నం జూలై 19 (ప్రజామంటలు):**
ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ బి శ్రీజ వైద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా డా. బి. శ్రీజ మాట్లాడుతూ.... జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం కార్యక్రమం గురువారం 20 రోజున నిర్వహించడం జరుగుతుందని, 27 జూలై, 2023 న మాప్ అప్ డే ఉంటుందని అన్నారు. దీనికి అర్హులైన 1 - 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు కౌమారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని గ్రామాలలోని అంగన్వాడి కేంద్రంలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మరియు డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు అంగన్వాడి టీచర్ ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తారని అలాగే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ మొదలైన వాటిలో వారి సంబంధిత హెడ్ మాస్టర్/ ప్రిన్సిపాల్ గారి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ఆశాలు మరియు ఏఎన్ఎం లు సహాయకారిగా ఉంటారని అన్ని గ్రామాలలో సంబంధిత శాఖల సమన్వయంతో మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. అల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవి అని ఈ మాత్రలు వేసుకోవడం వలన రక్త హినతను



నియంత్రిస్తుంది, పోషకాహార ఉపయోగితను మెరుగుపరుస్తుంది,పిల్లల సంపూర్ణ శారీరక మరియు మానసిక అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ మాత్రలు 1- 2 సంవత్సరాల పిల్లలకు అర (1/2) మాత్ర, 2-19 సంవత్సరాల పిల్లలకు 1 మాత్ర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ప్రభు మాట్లాడుతూ.... అర్హులైన ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని సంబంధిత శాఖల సమన్వయంతో మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, హెచ్ఈ వెంకటేశం, హెచ్ఈఓ కృపాకర్, సూపర్వైజర్ ఉష, ఎంఎల్ హెచ్ పి లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గణేష్, ఏఎన్ఎం లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు అవగాహన



**చిగురుమామిడి జూలై 19 (ప్రజామంటలు):**
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని సబ్ ఇన్స్పెక్టర్ సామల రాజేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. మైనార్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులో నమోదు చేస్తామని అన్నారు.మద్యం త్రాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే శిక్ష తప్పదని, త్రిబుల్ రైడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మరియు వాట్సప్ గ్రూపులో ఇతరులను కించపరిచే విధంగా గాని, అవమానపరిచే విధంగా గాని పోస్టులు చేస్తే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ పై కేసులో నమోదు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, నిర్వహణ భాధ్యత గురించి వివరించారు. శాంతి భద్రతల భాద్యత అందరిది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట సతీష్, మాజీ జెడ్పీటీసీ అందే స్వామి వార్డు సభ్యులు, చేల్పురి విష్ణమా చారి, ఎస్. కే. సిరాజ్, సుదగొని శ్రీనివాస్, ట్రాక్టర్ డ్రైవర్ల, ట్రాక్టర్ యజమానులు, అధ్యక్షులు,గ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థులకు లైబ్రరీ, వసతిగృహం, కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయింపుకై వినతి



**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):**
జిల్లా మున్నూరు కాపు విద్యార్థులకు లైబ్రరీ, వసతిగృహం మరియు కమ్యూనిటీ హాల్ కు స్థలం జగిత్యాల పరిధిలో కేటాయించాలని మున్నూరు కాపు నాయకులు మరియు విద్యావంతుల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలసి వినతి పత్రం అందజేసిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా మున్నూరు కాపు సంఘం %ు% బుగ్గారం జెడ్పీటీసి బాదినేని రాజేందర్, గొల్లపెల్లి జెడ్పీటీసీ జలేందర్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సతమ్మ, మాజి జెడ్పీటీసీ తోట ప్రభాకర్, పాక్స్ చైర్మన్ వేణు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ధర్మపురి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌల్ల భీమయ్య, మున్నూరు కాపు నాయకులు సామిండ్ల శ్రీనివాస్, కోల శ్రీనివాస్, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, కొక్కు గంగాధర్ సతన్న, శేఖర్, రాజేష్, మల్లేశం, రాజ్ రెడ్డి హరీష్, జనార్ధన్ అంజన్న, శ్రీను, శంకర్ మరియు విద్యావంతులు హరి అశోక్, తీగల శ్రీనివాస్, మున్నూరు కాపు ప్రతినిధులు మున్నురు కాపు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి మున్నూరు కాపులకు అండగా ఉంటా అని, జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలం ఇచ్చే విధంగా కృషి చేస్తా అనీ అన్నారు.

# ఇక వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం**



**మెట్ పల్లి జులై 19 (ప్రజామంటలు):**
మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ పసుపు పంట మద్దతు ధర 12 వేల రూపాయలు వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించడం విధంగా ఇప్పుడే వచ్చేసింది రైతులు నట్టేటట్లు ఉంచిన టిఆర్ఎస్ ప్రభుత్వం పసుపు మద్దతు ధర గత నాలుగు సంవత్సరాల నుంచి పోరాడుతున్న 10,000 లోపే ఉందని తీవ్రంగా రైతులు నష్టపోయారని ఇప్పుడు భారతదేశ మొత్తంగా ముఖ్యంగా తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో వేరే పంట వేయడం జరిగిందని దాదాపు ఈ సీజన్లో గత సంవత్సరం కన్నా దిగుబడి సగం పసుపు వరకు వచ్చే సూచనలు కనిపించడం లేదని వ్యాపారస్తులు అంచన ప్రకారం దేశ విదేశాలను అవసరం దృశ్య పసుపు ధర కింటాలు 20,000 లోపు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఒకవేళ రేట్లు పెరగనున్నా, పెరుగుకున్న రాహుల్ గాంధీ వరంగల్లో ప్రకటించిన విధంగా తెలంగాణలో కచ్చితంగా 12 వేల అంచనా జరుగుతుందని ఈ తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలను మోసం చేసిందని రైతుల అన్ని పంటల్లో నష్టాలు చేకూర్చిందని ఇక వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతుల ప్రభుత్వం అని ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

## పరామర్శించి ఆర్థిక సాయం



**చిల్పూర్ జులై 19 (ప్రజామంటలు):**
మండల పరిధిలోని శ్రీపతిపల్లి గ్రామంలో పోలబోయిన సాంబరాజు మరియు పోలబోయిన సిద్దమైన ఇరువురు కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ రాజు మరియు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు యాదవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, మండల మహిళ అధ్యక్షులు శోభ శ్రీనివాస్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సుప్రియ, గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మహేష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు నీల కరుణాకర్, రాజవరం గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల ఎల్లయ్య, సీనియర్ నాయకులు రోడ్డ యాదగిరి, మాలోతు యాదగిరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే...

**- మా వీధి పై దృష్టి పెట్టండి మహా ప్రభో...**



**కోరుట్ల టౌన్ జులై 19 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణం లోని జవహర్ రోడ్డులో గల ఆనంద్ మెడికల్ పక్కన ఉన్న చిన్న వీధి అది చిన్నపాటి వాన పడితే స్విమ్మింగ్ ఫుల్ లా మారిపోతుంది. ఈ వీధిలో వున్న వారు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాలంటే నీటిలోనే నడిచి వెళ్లాలని నీరు నిలిచి పోవడం వల్ల దోమలకు నిలయంగా మారి దుర్గంధం వస్తుందని దీని వల్ల అక్కడ ఉన్న ఇండ్ల వారు వ్యాధుల బారిన పడుతున్నారని, అధికారులు, స్థానిక కౌన్సిలర్ స్పందించి వెంటనే సిమెంట్ రోడ్డు వేయించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్ జులై 19 (ప్రజామంటలు):**
కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సాతారం గ్రామనికి చెందిన ఇరువురు మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వడి కృష్ణారావు పరామర్శించారు. కురుమ తిరుపతిరెడ్డి తల్లి గట్ల సత్తయ్య లు ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జువ్వడి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు చెక్కపల్లి కిషన్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యుల శ్రీనివాస్ గౌడ్, బోండ్ల నరసయ్య, సుద్దాల మురళి, బడే భూమయ్య, చిట్యాల రంజిత్, బడే రవి, గుర్రాల నర్సయ్య, జిన్న రాజ్యం, భూమయ్య, రాజం, నరసయ్య, చినమత్యాలు తదితరులు వెంట ఉన్నారు.

# దేశానికి ఈ కూటమి దిక్సూచి కాగలదా..?

లోక్‌సభ ఎన్నికల్లో పాలక ఎన్‌డీఏను ఎదుర్కోవడమనే ఏకైక లక్ష్యంతో 26 ప్రతిపక్షాల కొత్త కూటమి 'ఇండియా' ఆవిర్భవించింది. దీని లక్ష్యం కేవలం మోడీని గద్దె దించడమే తప్ప మరోటి కాదని తెలుస్తూనే ఉంది. ఇదికేవలం ఆపత్కాల కూటమిగానే అవతరించింది. కేంద్రంలోని మోడీ, బిజెపిలను ఎదుర్కోవడం తప్ప మరో లక్ష్యం వీరికి లేదు. దేశానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి ప్రభుత్వాన్ని అందించగలమో అన్నది ప్రజలకు తెలియచేయలేదు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం వీరివద్ద కానరావడం లేదు. ఇలా చేద్దామన్న ఆలోచనచేయడం లేదు. కేవలం బీజేపీని ఓడించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైనే ఈ విపక్ష కూటమి చర్చించింది తప్ప దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లడంలోనూ...ప్రత్యామ్నాయ పరిష్కారం చూపడంలోనూ ఎక్కడా చర్చించలేదు. తాము అధికారంలోకి వస్తే దేశానికి ఏంచేయబోతున్నారో కూడా చెప్పలేకపోయారు. నిజానికి మోడీ అనుసరిస్తున్న విధానాలు కావచ్చు..పాలనా తీరు కావచ్చు.. దేశానికి ఏ విధంగా ఉపయోగ పడడం లేదో చెప్పలేక పోయారు. దానికి భిన్నంగా ఎలాంటి పాలన అందిస్తారో చెప్పలేకపోయారు. యూపిఏ పదేళ్ల పాలనలో అనుసరించిన విధానాలు ఎందుకు విఫలం అయ్యాయో, అవి ప్రజలకు ఎందుకు మేలుచేయలేక పోయాయో చెప్పలేదు. అలాగే యూపిఏ పదేళ్ల కాలంలో చోటుచేసుకున్న కుంభకోణాలకు నేటికీ సమాధానం చెప్పలేదు. ఇవన్నీ చర్చించి..గతంలో తప్పిదాలు..నేటి మోడీ పాలనలో జరుగుతున్న తప్పిదాలు చర్చించి, ప్రత్యామ్నాయం కోసం కూటమిగా ఏర్పడ్డామని చెపంపివుంటే బాగుండేది. నిజానికి మోడీ పాలనలో నిరంకుశమే నడుస్తోంది. మొత్తంగా విపక్షాల ఐక్యత కారణంగా దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలంగా వినిపించిన ఐక్యప్రగతిశీల కూటమి యూపీఏ అంతర్థానం కానుంది. దీని స్థానంలో సరికొత్త 'ఇండియా' ఆవిర్భవించింది. ఈ పేరును టీఎంసీ నాయకురాలు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తొలుత సూచించగా.. దానికి 'భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి అంటే ఇంగ్లీషులో ఇండియన్ నేషనల్ డెవల్‌పమెంటల్ ఇంక్లూజివ్ అలయెన్స్‌-ఇండియా) అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పూర్తి రూపం ఇచ్చారని.. దీనిపై కూటమి అగ్ర నేతలంతా చర్చించి, ఆమోదించారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. కర్నాటక రాజధాని బెంగళూరు సమావేశంలో ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపిన ప్రతిపక్ష నేతలు తమ పోరాటాని కి ఓ రూపం తేవాలని నిర్ణయించారు. తొలుత 'ఇండియా' కూటమిని ఆమోదించారు. 11 మందితో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విపక్షాల తదుపరి భేటీ ముంబైలో నిర్వహించాలని నిర్ణయించారు. 26 రాజకీయ పార్టీల తరఫున 40 మంది నేతలు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయా లను వ్యక్తం చేశారు. ఈ భేటీ విజయవంతం అయ్యిందని, తమ సమావేశం ప్రధాని మోదీకి వణుకు పుట్టించిందని.. అందుకే హడావుడిగా ఎన్‌డీఏ భేటీ ఏర్పాటు చేశారని కొందరు తెలిపారు. అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పోరాడే లౌకిక పార్టీలన్నింటికీ 'ఇండియా'లో చోటు ఉంటుందని బదులిచ్చారు. పట్నాలో జరిగిన విపక్షాల తొలి సమావేశానికి 15 పార్టీల నేతలు హాజరుకాగా, బెంగళూరు సమావేశంలో 26కు పెరిగింది. ముంబైలో జరిగే మూడో సమావేశం నాటికి 30 దాటేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు. జట్టుకట్టిన తమ పార్టీలకు కొన్ని రాష్ట్రాల్లో పరస్పరం విభేదాలున్నా.. అవి సైద్ధాంతికపరమైనవి కావని.. దేశ ప్రయోజనాల కోసం.. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణకు వాటిని పక్కనపెట్టామని చెప్పుకొచ్చారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీచేస్తామని.. బీజేపీపై విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విపక్ష కూటమి నాయకుడెవరని కూడా తేల్చలేదు. ఇది ఎన్‌డీఏ, ఇండియా మధ్య..ప్రధాని మోదీ, ఇండియా మధ్య, వారి సిద్దాంతానికి, ఇండియాకు మధ్య పోరాటం గా అభివర్ణించారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోదీని వ్యతిరేకిస్తున్న, బీజేపీని దాని ప్రస్తుత భావజాలాన్ని వ్యతిరేకిస్తున్న వారంతా తాజా రాజకీయాలతో పాటు..ఆయా రాష్ట్రాల్లో తాము అనుసరిస్తున్న పాలనా విధానాలు సరైనవా కావా అన్నది కూడా చర్చించి ఉంటే బాగుండేది. బెంగళూరు వేదికగా రెండు రోజులపాటు జరిగిన విపక్షాల ఐక్యతా భేటీలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలు....ఆయా రాష్ట్రాల్లో తాము ఎంతవరకు విజయం సాధించామన్నది ముందుగా చర్చించలేదు. కేంద్రరాష్ట్ర సంబంధాలను చర్చించలేదు. ఇందులోని వారంతా రాజకీయంగా పదవుఉల అనుభవించి, ఇప్పుడు మూలనపడుకున్న వారే. తామాంతా కరెక్ట్...మోడీ మాత్రమే రాంగ్ అన్న భావనలో ఉన్నవారే. రాజకీయాల్లో ఇది ఎప్పటి నుంచో ఉంది. ఎదుటివాడే రాంగ్ అన్నది రాజకీయపార్టీల సహజ సిద్ద లక్షణం. కేవలం మోడీకి వ్యతిరేక మనే ప్రాతిపదికన ముందుకు పోతే ప్రజల్లో సానుభూతి పొందలేరు. ముందుగా ఆత్మవిమర్శ చేసుకుంటేనే మంచిది. అప్పుడే ప్రజలు కూడా విపక్షాలను విశ్వసిస్తారు. ఇకపోతే మోడీని మించి ఇంతకన్నా మంచి పాలన అందించగలమన్న భావన కలిగించేందుకు ఏం చేస్తారన్నది కూడా చెప్పలేకపోయారు. దేశం ఉ ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించలేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నేతలంతా గతంలో దేశాన్ని ఏలిన వారే. అలాగే మోడీని వ్యతిరేకిస్తున్న వారంతా ప్రాంతీయ పార్టీలు పెట్టి ఆయా రాష్ట్రాల్లో పాలన సాగిస్తున్నవారే. వారెవ్వరూ అద్భుతాలు సృష్టించడం లేదు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి కట్టాలనే ఏ ప్రాజెక్ట్ అయినా సరే.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాతిపదికగా చేసుకోవలసి ఉంటుంది. ప్రధానంగా ఈ అంశాల పట్ల స్పష్టత లేకుండా ప్రజల నుంచి మద్దతు పొందలేరని గుర్తిస్తే మంచిది. అందుకే మోడీ చేస్తున్నదేమిటి..దానికి విరుద్ధంగా తాము ఏం చేయగలమో చెప్పడానికి సిద్ధంగా ఉండాలి. కేవలం కలసి కూర్చుని మోడీని దెబ్బకొట్టడమే లక్ష్యంగా ఐక్యత సాధ్యం కాదని కూడా గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# వేయి వరహాల గుర్రం...



పట్నం నుండి వచ్చిన తన కుమారుడిని చూస్తూ, "నాయనా!మోసపోయాను.నీ చెల్లాయి పెళ్ళికి నువ్వు పంపిన వేయి వరహాలు ఇంట్లో దాచాలంటే ధైర్యం చాలక ,దొంగలకు భయపడి,చాకిచర్ల షావుకారు వద్ద దాచాను. అతను నన్నుమోసగించాడు. అసలు నువ్వు నాకు వేయి వరహాలు ఇవ్వలేదు అంటున్నాడు. "అన్నాడు చంద్రయ్య..

" ఆ షావుకారు పేరేమిటి? "అన్నాడు శివయ్య..

" అతని పేరు ధనపతి.వడ్డీవ్యాపారి.. అతనికి గుర్రపుస్వారి అంటే చాలాఇష్టం.అతను రకరకాల గుర్రాలను సేకరించి,అధిక ధరలకు అమ్ముతూ ఉంటాడు "అన్నాడుచంద్రయ్య " సరే,నేను ధనపతి నుండి వేయి వరహాలు తిరిగి తీసుకు వస్తాలే,బాధపడకు అని తండ్రిని ఓదార్చి,,తమ ఊరిలోని తన ఇద్దరు మిత్రులను కలసి, మరు దినం వారిని సుబ్బరాయుడు సత్రం గ్రామంలోని సంతకు వచ్చి ఏం చేయాలో వివరించాడు..

మరు దినం సంతలో తెల్లని గుర్రం పైన వచ్చి,శివయ్య ఆ గుర్రాన్నిఅమ్మకానికి పెట్టాడు. ఆగుర్రాన్ని చూసిన ధనపతి " నాయనా!ఈ గుర్రం జాతి ఏమిటి?దీని ప్రత్యేకతఏ మిటి? వెల ఎంత "అన్నాడు.

"అయ్యా!ఇది పంచకల్యాణి జాతిది. దీని ప్రత్యేకత ఏమిటంటే, దీనిపైన కూర్చొని మనం మనసులో ఏ దేవాలయం తలచుకున్నాఆ దేవుని దర్శనం అవుతుంది ,దీని వెల వేయి వరహాలు"అన్నాడుశివయ్య.. అప్పటికే అక్కడకు సంతలోని జనం చాలా మంది వచ్చి చేరారు..

అక్కడకు వచ్చిన శివయ్య స్నేహితుడు ఒకరు "ఏమయ్య నువ్వు చెప్పింది నిజమైతే నీకు పన్నెండు వందల వరహాలు ఇస్తా. ఏది నన్ను గుర్రంపైకి ఎక్కించి, నేను నా మనసులో తలచుకున్న ఆలయం కనిపిస్తుందేమో చూస్తాను " అన్నాడు. ఇంతలో అక్కడకు వచ్చిన మరోశివయ్య స్నేహితుడు "అయ్య నువ్వు చెపుతుంది నిజమైతే నేను పదేహేను వందలవరహాలు ఇచ్చికొంటాను "అన్నాడు. " అయ్యా ఈ గుర్రం ఒక రోజులో రెండు పర్యాయాలు మాత్రమే తన మహిమ చూపగలదు. ముందుగా వచ్చి గుర్రం ఎక్కుతాను అన్నవారిని ఎక్కించడం న్యాయం"అని ముందుగా వచ్చిన అతనిని గుర్రం ఎక్కించాడు శివయ్య.. గుర్రం ఎక్కిన అతను కళ్ళు మూసుకుని నమస్కరిస్తూ "ఆహ ఏమి భాగ్యం కాశీవిశ్వనాధుని దర్శనం కలిగింది.. హరహర మహదేవ్ "అని గుర్రం దిగాడు.

అది చూసిన ధనపతి ఆశ్చర్యపోయి, ఎలాగైనా ఈ గుర్రాన్ని తను దక్కించుకోవాలి అనుకున్నాడు.

రెండో వ్యక్తి గుర్రం ఎక్కికళ్ళు మూసుకుని నమస్కరిస్తూ, "ఆహా! సముద్రతీరాన కొలువైన రామేశ్వరసైతకలింగం దర్శనం కలిగింది. నాజన్మధన్యం "అని గుర్రం దిగాడు. "అయ్య,గుర్రం మహత్యం పరిక్షించారు. కానీ,ఈ గుర్రాని మొదట ఈషావుగారికి చూపించి,ధర చెప్పాను. కనుక, నేను వేయి వరహలకే గుర్రాని ఆయనకు సమ్మతమైతే ఇస్తాను. మీకు ఈ గుర్రం కావాలి అంటే,షావుకారుగారు అమ్మితే, అడిగిన ధర చెల్లించి, వారి నుండి కొనుగోలు చేయండి "అన్నడుశివయ్య. "భేష్,వయసులో చిన్నవాడివైనా, వేయివరహాల మాట అన్నావు. ఇవిగో వేయి వరహాలు "అని శివయ్య చేతికి వరహాల మూట అందించాడు ధనపతి. "అయ్య తమరు గుర్రంపైన ఎక్కలేదు. ఆలయ దర్శనం చేసుకోలేదు "అన్నాడుశివయ్య. "భలేవాడివయ్య, నువ్వువాళ్ళు, నా కళ్ళముందే కదా,పరిక్షించి,ఈ గుర్రానికి అధిక ధర చెల్లించడానికి ఇష్టపడ్డారు. సాటివారిని నమ్మకపోతేఎలా? "అంటూ తన గ్రామానికి బయలుదేరాడు ధనపతి.

ఊరి పొలిమేరలలో తనమిత్రులతో కలసి తన తండ్రి కోల్పోయిన ధనం,ధనపతి వద్ద నుండి నేను తెలివి గారాబట్టానో 'అని వారికి వివరిస్తూ తన ఊరు చేరాడు.

**బెల్లంకొండనాగేశ్వరరావు. చెన్నయ్. 9884429899.**

## తుర్రేబాజ్ ఖాన్ పోరాటం...

# నేటికీ స్ఫూర్తి దాయకం...

భారత ప్రథమ స్వతంత్ర సంగ్రామంగా పేరెన్నిక గన్న 1857 సిపాయిల తిరుగుబాటు ఉత్తర భారతావనిలో ప్రారంభం అయినా దాని ప్రభావం దక్షిణ భారతదేశానికీ విస్తరించింది. ఈ తిరుగుబాటుకు నిజాం పరిపాలనా ప్రాంతమైన హైదరాబాద్ కు సంబంధాన్ని సూచించే చారిత్రక అంశమే తుర్రేబాజ్ ఖాన్ మార్గదర్శక జీవితం. ఆధునిక మారణ ఆయుధాలు కలిగి, అపారమైన సైనిక బలగాలున్న బ్రిటీష్ వారికి ఎదుర్కోవడం, ఎదురొడ్డి పోరాడడం ఆత్మహత్యా సదృశమని తెలియని వారుండరంటే అతిశయోక్తి కానేరదు. పోరుబాటలో మరణం పాలకులను తరిమి కొట్టేందుకు నడుం కట్టి, ఆయుధం చేతపట్టి, కదన రంగాన్ని ఎన్నుకుని పోరాడి అసువులు బాసి, అమరులైన పోరాట యోధులలో పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ ఒకడు. అందుకే చరిత్రలో



చిరస్థాయిగా నిలిచి పోయాడు. పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ పరాక్రమాలకు పెట్టింది పేరైన రొహిల్లా సైనిక పటాలానికి చెందిన నాయకుడు. ప్రఖ్యాతి చెందిన అరబ్బులు, రొహిల్లాలు గల సైనిక దళానికి నాయకత్వం వహించిన తుర్రేబాజ్ ఖాన్, హైదరాబాద్ నివాసి పఠాన్ రుస్తుం ఖాన్ కుమారుడు. ఆయన బ్రిటిషు సైన్యంలో చేరి ఔరంగాబాదు బ్రిటీష్ కంటోన్మెంటులో జమేదారుగా పని చేశాడు.

1857లో మీరట్ లో ప్రారంభమైన తిరుగుబాటు బావుటా హైదరాబాద్ కు చేరడంతో... హైదరాబాద్లో తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లావుద్దీన్ నేతృత్వంలో జరిగిన తిరుగుబాటు, రెసిడెన్సీలో ఖైదీగా ఉన్న జమేదార్ చీదా ఖాన్ను విడిపించడానికి అవసర మైనది. చరిత్రాత్మక మక్కా మసీదు నుండి బయలుదేరి, బ్రిటిష్ ఆధిప త్యానికి చిహ్నమైన హైదారాబాద్ రెసిడెన్సీ మీద సుమారు ఐదు వందల మంది సాహసికులతో 1857జూలై 17న సాహసోపేతమైన దాడి చేశారు. రెసిడెన్సీ గోడకు సమీపంలో ఉన్న రెండు ఇళ్లను ఖాళీ చేయించి అందులో నుంచి గోడను ధ్వంసం చేసి రెసిడెన్సీలోకి ప్రవేశించారు. వీరి వెంట ఐదు వేలకు పైగా రొహిల్లాలు, అరబ్లు, విద్యార్థులు, ఇతర సామాన్యులూ ఉన్నారు. కానీ, దాడి గురించిన సమాచా రాన్ని నిజాం మంత్రి తురబ్ అలీఖాన్ బ్రిటీషర్లకు చేర వేయడంతో గోడను ధ్వంసం చేసి రెసిడెన్సీలోకి తుర్రేబాజ్ సారథ్యంలో తిరుగు బాటు దారులు ప్రవేశించగానే బ్రిటీష్ సైన్యం సాయుధులై ప్రతిదాడికి సిద్ధంగా ఉన్నారు. జులై 17 సాయంత్రం ఆరు.. ఏడు గంటల ప్రాంతంలో మొదలైన ఈ పోరాటం తెల్లవారు జామున నాలుగు గంటల వరకు జరిగింది.

దాడిలో పలువురు సహచరులను కోల్పోయిన ఖాన్, బ్రిటిష్ – నిజాం బలగాలకు 1857 జూలై 22న పట్టు బడ్డారు. ఆయనకు ప్రభుత్వం ద్వీపాంతరవాస శిక్ష విధించి, యావదాస్తిని పాలకులు స్వాధీనం చేసుకున్నారు. కాపలాగా పెట్టిన సెంట్రీలలో కూడా మాతృభూమి పట్ల అభిమానాన్ని ప్రేరేపించి, వారి సహకారంతో 1859 జనవరి 18న జైలు నుండి తప్పించు కున్నాడు. ఆగ్రహించిన ప్రభుత్వం తుర్రేబాజ్ ఖాన్ను పట్టితెచ్చిన వారికి 5వేల రూపాయల నగదు నజరానాను జనవరి 19న ప్రకటించింది. నిజాం నవాబు ప్రకటించిన నజరానాకు ఆశపడిన కుర్బాన్ అలీ అనే నమ్మక ద్రోహి తుర్రేబాజ్ ఖాన్ ఆచూకిని బహిర్గతం చేశాడు. ఆ సమాచారంతో 1859 జనవరి 24న, మెదక్ జిల్లాలోని తూప్రాన్ అను గ్రామం మీద నిజాం, బ్రిటిష్ సైన్యాలు విరుచుకు పడ్డాయి. పోరాటంలో శత్రువు తుపాకి గుండ్లకు తుర్రేబాజ్ ఖాన్ గురైనాడు. తరువాత ఆ యోధుని మృత దేహాన్ని బ్రిటిషు సైన్యాలు హైదారాబాద్ కు తరలించాయి. ఆయన భౌతిక కాయానికి అంత్య క్రియలు జరపకుండా ఇనుప సంకెళ్ళతో కట్టేసి ప్రస్తుతం సుల్తాన్ బజారు పోలీసు స్టేషన్ ఉన్న చోట, ఇలాంటివి పునరావృతం కాకుండా, స్థానికుల్లో భయాందోళనలు కలిగించేందుకు బహిరంగంగా వేలాడ దీశారు. స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర పుటలలో స్థానం పొంది అమరుడై, చిరస్మరణీయుడైన తుర్రేబాజ్ ఖాన్ పఠాన్, శ్రీ మౌల్వీ అల్లావుద్దీన్ తదితర యోధుల దాడి సంఘటనలకు గుర్తుగా, వీరయోధుల స్మారకార్థం, హైదరాబాదు నగరం నడిబొడ్డున గల కోటిలోని సిటీ బస్టాండు వద్ద (అది అనాటి రెసిడెన్సీ ప్రాంతం) స్వతంత్ర భారత ప్రభుత్వం 1957లో స్మారక స్థూపాన్ని నిర్మించింది. అలాగే కోటి విమెన్స్ కాలేజీ నుంచి పుల్లి బౌలీ ఎక్స్ రోడ్ వరకు ఉన్న దారికి తుర్రెబాజ్ ఖాన్ పేరు పెట్టారు. కానీ, దాన్ని ఆ పేరుతో వ్యవహరించడం మరిచి పోవడం జరిగింది. స్థానిక పోరాట యోధుడి గురించి స్మరించడం, పాఠ్యాంశాల్లో చేర్చడం, భావి తరాలకు తెలియ చేయడం అత్యవసరం.



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



# సంకల్పమే కాళ్లూ చేతులుగా..

హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాకు చెందిన టింకేస్ కౌశిక్ చిన్నతనం నుంచీ చాలా చురుకైనవాడు. తొమ్మిదేళ్ల వయసులో, 2002లో ఒకరోజు స్నేహితులతో కలిసి ఇంటిపై గాలిపటం ఎగరేస్తున్నాడు. అది హైటెన్షన్ విద్యుత్ వైరులో చిక్కుకుంది. కౌశిక్ గాలిపటం తీసుకునేందుకు ప్రయత్నించగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఎడమ చేయి, రెండు కాళ్లు కాలిపోయాయి. అతను బతికే అవకాశం లేదని వైద్యులు చెప్పారు. అయినా తల్లిదండ్రులు ఆశ వదులుకోలేదు. అందుకే తన తల్లిదండ్రుల సంకల్ప శక్తే తనను బతికించిందంటాడు కౌశిక్. 'నాకు మూడేళ్ల పాటు చికిత్స జరిగింది. ఆ సమయంలో అమ్మ నన్ను ఎత్తుకుని పాఠశాలకు తీసుకెళ్లేది. నా స్నేహితులతో ఆడుకోలేకపోయాను. తోటి పిల్లలు చేసేదేమీ నేను చేయలేను. రోజంతా క్లాస్‌రూములోనే కూర్చొని ఉండేవాడిని. అయినా నా స్నేహితులు కాసేపు నాతో గడిపేవారు. అది నాకు మంచి అనుభూతినిచ్చేది' అని వివరిస్తాడు కౌశిక్. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, కౌశిక్ తల్లిదండ్రులు 2012లో అతనికి కృత్రిమ కాలు అందించారు. దీంతో కౌశిక్ స్వతంత్రంగా తిరగడం ప్రారంభించాడు. ఒంటరిగానే కాలేజీకి వెళ్లేవాడు. 2015లో గ్రాడ్యుయేషన్ తర్వాత, ఉద్యోగ ప్రయత్నాలు చేశాడు. సంవత్సరం పాటు ఖాళీగా ఉండడంతో, శరీరానికి వ్యాయామం లేక విపరీతంగా బరువు పెరిగాడు. తన శరీరం చేయగలిగిన వ్యాయామాల గురించి తెలుసుకున్నాడు. చుట్టూ ఉన్నవారు ఏపనీ చేయలేని తన అసమర్థత గురించి మాట్లాడుకుంటున్నా, అవేవీ పట్టించుకోకుండా శారీరక శ్రమను మెరుగుపరచుకోవడంపై దృష్టి పెట్టాడు.

గాంధీ జయంతి రోజు తాను పాల్గొన్న రెండు కిలోమీటర్ల మారథాన్ వీడియోను కౌశిక్ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. ఈ వీడియోలో కృత్రిమ అవయవాల కోసం విజ్ఞప్తి చేశాడు.

దీంతో హైదరాబాద్‌కు చెందిన ఆదిత్య మెహతా ఫౌండేషన్ ద్వారా కృత్రిక కాళ్లకు స్పాన్సర్‌షిప్ వచ్చింది. అప్పట్నుండి కౌశిక్ ఫిట్‌నెస్ కోసం స్విమ్మింగ్, సైక్లింగ్ ప్రారంభించాడు. సైక్లింగ్‌లో పారాలింపిక్స్ లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలనుకున్న కౌశిక్, అది చాలా ఖరీదైనది కావడంతో ఆ కలను వదులుకున్నాడు.

# రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

## - ప్రజల ప్రాణాలు కాపాడుదాం
## - అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** జిల్లాలో జరుగు రోడ్డు ప్రమాదాల నివారణకు బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ల ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్డు కండిషన్ లో లేకపోవడం, సైనేజ్ బోర్డు లు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలను చైతన్యం చేసేందుకు పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులతో చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. పట్టణాలలో సరిపడే పార్కింగ్ ప్రదేశాలు లేక అక్కడక్కడ రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేసే పరిస్థితులు ఉన్నందున వెంటనే పార్కింగ్ ప్రదేశాలను మున్సిపల్ అధికారులు గుర్తించాలన్నారు. జిల్లాలో ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా స్పందించేందుకు వీలుగా జిల్లా ఏరియా ఆసుపత్రి, ప్రాంతీయ వైద్యశాల లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. హైవేలలో ప్రమాదాలు జరిగినప్పుడు హైవేల పై ఉండే దాబాలు, విలేజెస్ కు దగ్గర్లో ఉన్న హాస్పిటల్ వివరాలు తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది అన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరో ని



ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేవిదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్, విలేజెస్ కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న 55 బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను పంచాయతీ రాజ్ మరియు ఆర్%డ%బి ప్రబుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ర్యాష్ డ్రైవింగ్, విత్ ఔట్ నెంబర్ ప్లేట్, , డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ వాటి పై దృష్టి సరించమని అన్నారు. ఈ సమావేశంలో టిఎస్ఆర్టిసి రీజనల్ మేనేజర్ చందర్రావు, ఎక్సైస్ అసిస్టెంట్ సూపరిండెంట్ చంద్రబాబు నాయక్, జిల్లా వైద్యాధికారి శ్రీధర్, ఆర్టిఓ వంశీధర్, డీఎస్పీలు వెంకట్ స్వామి, శ్రీనివాస్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు పోలీస్ అధికారులు, రోడ్ సేఫ్టీ ఇంజనీర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో అన్నపూజ

**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** జనగామలోని స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో అన్నపూజ



చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పంట నష్టం జరగకుండా, భూమి మీద నివసించే ప్రతి ప్రాణికి ఆహారం కొదవ లేకుండా, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉ ండడానికి అయ్యగారు మిరియాల రాజేష్ ఆ పరమేశ్వరుడికి అన్నపూజ నిర్వహించారు. స్వామివారికి ధూపం, దీపం, నైవేద్యం సమర్పించి ఆ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

## 15 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు దుమాల రాజ్ కుమార్, రంగు మహేష్, అర్వపల్లి శ్రీనివాస్, ఎలుమాద్రి కిషోర్, డా. విజయ్, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ



**మొగుళ్ళపల్లి జూలై 19 (ప్రజామంటలు):** పిఆర్ఆర్ ఫౌండేషన్ రంగాపురం ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్నేని రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాగా కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న పిఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం లక్ష్మీ అధ్యాపక బృందం సత్యనారాయణ, రఘు, సదానందం, శర్మ, మార్కండేయ, మాధవి, అనిత, పద్మ ఫౌండేషన్ సభ్యులు సుధాకర్ యాదవ్, శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆశీస్సులతో జనగామ జడ్పిటిసి 15 వ ఫైనాన్స్ నిధుల నుండి గ్రామ శ్రీదుర్గామాత ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం రేకులతో షెడ్డు నిర్మాణం, మంచి నీళ్ల ట్యాంక్, బాత్రూమ్స్, నిర్మాణంతో పాటు గ్రామంలో సి.డి.ఎఫ్. నిధులతో 8వ వార్డ్ లో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జనగామ జెడ్పీటీసీ దీపిక రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ.... గ్రామస్తుల కోరిక మేరకు కంబాల కుంట పై సీసీ రోడ్డు వేయుటకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని, 8వ వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సంబంధిత డి.ఇ. కి ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం, జనగామ మండల రైతు కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బైరగోని యాదగిరి, మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు బండ లక్ష్మీ వెంకటేశం, గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, గ్రామ ఎంపీటీసీ అంబాల రవి గౌడ్, దుర్గామాత ఆలయ చైర్మన్ గోదల వంశీధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నబోయిన నరసయ్య, గ్రామ వార్డు మెంబర్ ఎండి ఇబ్రహీం, కొండబోయిన రాజు యాదవ్, మల్యాల వేణు, ఆకుల శ్రావణ్, బండ రాములు, బంద్రు సత్తయ్య, బండ వెంకటేష్, ఆత్మకూరి యాదగిరి, సంకటి రమేష్, గొలుసుల ఎల్లయ్య, సంకటి నరసయ్య, గోనెల కుమార్, కంతిరి ప్రేమ్ సాగర్, సంకటి రామ్మూర్తి, సంకటి శ్రీధర్, మేదరి గణేష్, తదితర నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## సైకిల్ పొందిన విద్యార్థులతో మంత్రి సతీమణి



**గొల్లపల్లి జూలై 19 (ప్రజామంటలు):** చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజా సేవకు తమ జీవితాలు అంకితం.

సుదీర్ఘకాలంగా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజాసేవ చేయడం ఉన్నంత సంతృప్తి తనకు మరొకటి లేదని చివరి శ్వాస ఆగిపోయే వరకు ప్రజాసేవ కి జీవితాన్ని అంకితమని మంత్రి కొప్పుల ఈశ్వర సతీమణి ఎల్ ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజర్ చైర్మన్ కొప్పుల స్నేహలత ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం గొల్లపల్లి మండల గోవిందపల్లెలో జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 15 మంది నిరుపేద విద్యార్థినులకు ఎల్ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో సైకిల్ సైకిల్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరుపేదలకు తమ వంతు సేవ చేస్తున్నారని అవకాశం చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు తమ వంతు సేవ చేస్తానని ఈ అవకాశాలను ఆయ వర్గాల ప్రజలు విద్యార్థులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు నిరుపేదలకు సేవ చేయడంలో ఉన్నత తృప్తి తమకు మరెందులో దొరకదని అందుకే మంత్రి ఈశ్వర్ నేను తమ చివరి ఊపిరి ఆగిపోయేంతవరకు ప్రజల క్షేత్రంలో ప్రజలకు సేవ చేస్తూ ఉంటానని తెలిపారు. తమకు ఉచ్చితంగా సైకిల్ పంపిణీ చేసిన సంస్థ చైర్మన్ కు ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేకంగా తెలిపారు.

# మూడు గంటలా.. మూడు పంటలా.. తేల్చుకోవాలి

## - ఎంపీపీ నక్క శంకరయ్య

గొల్లపల్లి జూలై 19(ప్రజా మంటలు): కాంగ్రెస్ పార్టీ మాదిలో ఉన్న మూడు గంటల విద్యుత్ కావాలని టిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరాత మూడు పంటల పండించుకునే అవకాశం కావాలని రైతులే తెలుసుకొని ఎంపీపీ శంకరయ్య అన్నారు బుధవారం గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో రైతు వేదికలో క్లస్టర్లో గ్రామాల రైతులతో ఉచిత విద్యుత్తు పంపిని చేసే పార్టీ అధ్యయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ శంకరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు గడిపిన అరగోషను చూసి సీఎం కేసీఆర్ బాధితుల బాధలు తీర్చాలని సంకల్పతో 24 గంటలు ఉచిత విద్యుత్తును అందిస్తూ రైతులను మూడు పంటలు పండించుకునేలా వెసులుబాటు కల్పిస్తూ దాన్ని పూర్వక కాంగ్రెస్ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి మూడు గంటల ఉచిత విద్యుత్తు చాలని రైతుల పట్ల వ్యాఖ్యలు చేసిన రైతు వ్యతిరేక వైఖరిని బట్టబయలు చేసుకున్నారని ఆరోపించారు త్వరలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటేస్తే రాష్ట్రం చీకట్లో మగ్గడం ఖాయమని బీజేపీ మద్దతు తెలిపితే మతం పేరిట ప్రజల మంటలు కుట్టిస్తారని



విమర్శించారు రైతు వేదిక పక్షపాతి అయిన సీఎం కేసీఆర్ సారథ్యంలో టిఆర్ఎస్ పార్టీ గుర్తుకు ఓటు వేసిఎమ్మెల్యేగా మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మరోసారి విజయాన్ని కట్టబెట్టలాని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జలంధర్ వైస్ ఎంపీల సత్యం ఏఎంసీ చైర్మన్ హమ్మండ్లు వైస్ చైర్మన్ లింగారెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రమేష్.బాబు మండలకన్వీన రవీందర్ రెడ్డి యూత్ అధ్యక్షు దురవీందర్ కన్వీనర్ రామచంద్ర రెడ్డిఉపాధ్యక్షులు రాజేందర్ నాయకు లు, కమలాకర్ రావు లింగారెడ్డి దామోదర్ రావు రాంగోపాల్ రెడ్డి లక్ష్మణరావు వివిధ గ్రామాల రైతులు నాయకులు పాల్గొన్నారు

# ప్రయాణం ప్రాణసంకటం..!



ఖైంసా,:జిల్లాలో రెండేళ్లుగా భారీ వర్షాలు, వరదలతో చాలా రహదారులు కోతకు గురై గండ్లు పడ్డాయి. వాటిలో కొత్తగా నిర్మించిన పంచాయతీ రాజ్ (పీఆర్) రోడ్లు అధికంగా ఉన్నాయి.

నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించక అనతి కాలంలోనే పాడవుతున్నాయని, వాటికి వరదలు సాకుగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. గుత్తేదారుల ఒప్పందం ప్రకారం.. వాటి నిర్వహణ కాలపరిమితి గడువు దాటకున్నా పునరుద్ధరించే చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. వీటి అభివృద్ధికి పీఆర్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించగా రూ. 31.44 కోట్లు మంజూరు చేసింది. అయినా మరమ్మతులు చేపట్టడం లేదు.

## కనుక గంగు జ్ఞాపకార్థం నిరుపేద మహిళలకు చీరల పంపిణీ



**మల్లాపూర్ జూలై 19 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల నమస్తే తెలంగాణ సీనియర్ పాత్రికేయులు కనుక సంజీవ్ తల్లి కనుక గంగు మొదటి వర్ధంతి సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు, కనుములు పంపిణీ చేశారు. త్వరలోనే కనుక గంగు జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, పుప్పల మహేష్, మహిళలు, తదితరులు ఉన్నారు.



జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం జగదేవ్ పేట గ్రామంలో ఎల్.యం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైస్కూల్లో 20 మంది నిరుపేద విద్యార్థినీలకు సైకిళ్లను పంపిణీ చేసిన ఎల్.యం. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్ కొప్పుల ఈశ్వర్ స్నేహలత



జగిత్యాల పట్టణ, అర్బన్ మండలానికి చెందిన 7 గురు లబ్దిదారులకు సీఎం సహయనిధి ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం జరుగుతున్న సర్వే తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మల్లాపూర్ జులై 19 (ప్రజామంటలు):** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం జరుగుతున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ దివాకరన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, పల్లె ప్రగతి పనులు చేపట్టిన పనులను డంపింగ్ యార్డ్ శానిటేషన్ పల్లె ప్రకృతి వనాలను నర్సరీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్ డిఎఫ్ వెంకటేశ్వరరావు, డిఎస్పి రవీందర్ రెడ్డి, డిఎల్ పిఓ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీడీవో జగదీష్, ఏఓ లావణ్య, ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి సర్పంచ్ సరితా కమలాకర్రెడ్డి తదితరులున్నారు.

## రోడ్డుపై వంట వార్పు గొల్లపల్లిలో రాస్తారోకో చేస్తున్న జిపి కార్మికులు



**గొల్లపల్లి జూలై 19 (ప్రజామంటలు):** తమ సమస్యలను పరిష్కరించాలని జిపి కార్మికులు వంట వరకు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొల్లపెల్లి మండల జీపి ఉద్యోగుల కార్మికుల రోడ్డుపై వంటా వార్పు నిర్వహించిన అనంతరం రాస్తారోకు చేసి బుధవారం ప్రభుత్వానికి నిరసన తెలిపారు గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికులకు సంఘం సంఘాల ఐక్యవేదిక జీవిస్టి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు డిమాండ్ సాధన కోసం జిపి కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకుచేరింది. సమ్మెలో భాగంగా సిఐటి గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి తల్లి వచ్చిన జిపి కార్మికులకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ధర్మారం రహదారి వంట వార్పునిర్వహించి సామాంతర భోజనాలు చేసే ప్రభుత్వాన్ని నిరసన తెలిపారు అనంతరం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుపై వెళ్లే వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. నాణ్యమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో నవీన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల శాఖ అధ్యక్షులు జంగల్య గ్రామ పంచాయతీ కార్మికులు మహేష్, అశోకు, రాజు, నాయక్ లక్ష్మణ్, మహేష్, రాజేశ్వరి, శేఖర్, గంగారం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డెల్టా ఆధునీకీకరణపై కొనసాగుతున్న నిర్లక్ష్యం



ఏలూరు:పంట కాలువల ఆధునికీకరణపై ఈ ఏడాదీ సందిగ్ధ పరిస్థితి కన్పిస్తోంది. రాబోయే వేసవిలో డెల్టా ఆధునికీకరణకు సంబంధించి చేపట్టబోయే పనులకు సంబంధించి, టెండర్ల ప్రక్రియకు సంబంధించిన స్పష్టత లేదు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే ఈ ఏడాదీ డెల్టా ఆధునికీకరణ పనులపై ప్రభుత్వం చేతులెత్తేసినట్లేనా అనే చర్చ రైతుల్లో నెలకొంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా డెల్టా పరిధిలో 5.29 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. ఈ సాగు మొత్తానికి గోదావరి నుంచి పంట కాలువల ద్వారా వచ్చే సాగునీరే ఆధారం. 11 ప్రధాన కాలువలు, 300కుపైగా పిల్ల కాలువల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతోంది. ఏడాదికి దాదాపు 20 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఇంత పెద్దఎత్తున పంట పండించేందుకు ఆధారమైన కాలువల ఆధునికీకరణను వైసిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. తూడు, గుర్రపుడెక్క వంటివి తీయడం తప్ప ముఖ్యమైన కాలువల్లో మెరకతీసే పనులు మాత్రం నామమాత్రంగా మారాయి. 2007లో అప్పటి ప్రభుత్వం డెల్టా ఆధునికీకరణ పనుల నిమిత్తం రూ.1464.44 కోట్లు కేటాయించింది. ఇప్పటి వరకూ దాదాపు రూ.800 కోట్లు విలువ చేసే పనులు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇంకా రూ.600 కోట్ల విలువ చేసే ఆధునికీకరణ పనులు జరగాల్సి ఉంది. 2019లో అప్పుడే వైసిపి ప్రభుత్వం ఏర్పడటంతో ఆధునికీకరణ పనుల ఊసే ప్రస్తావన లేకుండాపోయింది. 2020లో రూ.250 కోట్ల విలువైన పనులకు సంబంధించి జిల్లా ఇరిగేషన్ అధికారులు నివేదికలు తయారు చేసి ప్రభుత్వ అనుమతి కోసం పంపగా స్పందన లేదు. దీంతో పనులు జరగని పరిస్థితి ఏర్పడింది. 2021లో రూ.300 కోట్ల పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపగా అనుమతి రాలేదు. దీంతో మూడేళ్లు ఆధునికీకరణ పనులు అనేవి ముందుకు సాగిన దాఖలాల్లేవు. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాల్లో మంత్రులు మాట్లాడుతూ జనవరి నెలఖారులకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కాలువలు మూసివేసిన వెంటనే పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చేస్తుంటారు. అయితే క్షేత్రస్థాయిలో పనులు మాత్రం జరిగిన పరిస్థితి లేదు. ఈ ఏడాదిసైతం ఆధునికీకరణ పనులు జరుగుతాయా.. లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనుండటంతో ఆ సంవత్సరంలో ఆధునికీకరణ పనులు జరగడం కష్టమే. డెల్టా ఆధునికీకరణ జరగకపోవడంతో ప్రతియేటా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. చిన్నపాటి వర్షం వస్తే చాలు నారుమడులు, నాట్లు ముంపుబారిన పడుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. రబీలో ప్రతియేటా నీటిఎద్దడి సమస్యతో సతమతమవుతున్నారు. ఖరీఫ్‌లో భారీ వర్షాలు కురిసినప్పుడు పొలాల్లో నీరు కిందకు పారక పంటలు దెబ్బతింటున్నాయి. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఆధునికీకరణ గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఏడాదైనా ప్రభుత్వం ఆధునికీకరణ పనులపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

# ఎండు గడ్డి కొరత..!

కాళ్ల:పల్లెల్లో సైతం పశుగ్రాసానికి డిమాండ్ పెరిగింది. మండలంలో ఏటా క్రమంగా వరిసాగు తగ్గుతుండడం, యంత్రాలతో వరి కోతలు కోయడం వల్ల పశుగ్రాసం కొరత ఏర్పడింది. దీంతో రైతులకు పశు పోషణ కష్టంగా మారింది. చేసేది లేక పలుచోట్ల రైతులు పశువులను అమ్మేస్తున్నారు.ఇతర జిల్లాల నుంచి దిగుమతి..వరి చేలను యంత్రాలతో కోయడంతో మండలంలో పలు ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత అధికంగా ఉంది. దీంతో ఇతర జిల్లాల నుంచి గడ్డిని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎకరా విస్తీర్ణంలోని గడ్డి ధర రూ.8 వేలకు పైనే పలుకుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేది లేక కృష్ణ, గుంటూరు జిల్లాల నుంచి గడ్డిని దిగుమతి చేసుకుంటున్నామని వాపోతున్నారు. అధిక ధర చెల్లించి గడ్డి కొనుగోలు చేయాల్సి వస్తోంది. పశువుల పెంపకానికి గడ్డి దొరకడం లేదు. కొన్ని చోట్ల దొరికినా అధిక చెబుతున్నారు. ట్రాక్టర్ల యజమానులు ఎంత ధర చెబితే అంత ధర చెల్లించుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం పశువుల పెంపకం కష్టంగా మారింది.

# అదనపు వసూలు వాస్తవమే

## విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తనిఖీల్లో వెల్లడి

అమరావతి: తేమ, తరుగు తదితరాల పేరుతో రైతుల నుంచి ప్రతి క్వింటా ధాన్యానికి అదనంగా 3 నుంచి 6 కిలోలను రైస్‌మిల్లర్లు వసూలు చేస్తున్న మాట నిజమే. గోతాలూ సరిపడా ఇవ్వడం లేదు. రైతులకు హమాలీ, రవాణా ఛార్జీలూ ఇవ్వడం లేదు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లోనే ఈ విషయం వెల్లడైంది. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని 57 రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సేవలపై విజిలెన్స్ బృందాలు తనిఖీ చేశాయి. రైతులతో మాట్లాడి పలు వివరాలను సేకరించాయి. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం వంద్రాడ, విజయనగరం జిల్లా కోరుకొండ, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం, ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రతి 100 కిలోలకు అదనంగా 3 నుంచి 6 కిలోలు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు, శ్రీకాకుళం



జిల్లా వంద్రాడ, కృష్ణా జిల్లా కేసరపల్లి, చోడవరం, ఎన్టీఆర్ జిల్లా కొత్తూరు తాడేపల్లిలో గోతాలు సరిపడా ఇవ్వడం లేదని, ఇచ్చేవీ నాణ్యంగా లేవని రైతులు పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ, విజయనగరం జిల్లా కోరుకొండల్లో ధాన్యం రవాణా ఛార్జీలు చెల్లించడం లేదని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం, ఏలూరు జిల్లా భీమడోలు మండలం సూరప్పగూడెంలో హమాలీ ఛార్జీలు ఇవ్వడం లేదని వివరించారు. వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీపై ఇవ్వాలని ప్రకాశం జిల్లా బింగినపల్లిలో రైతులు కోరారు. అదే జిల్లాలోని తాళ్లూరు, ముండ్లమూరుల్లో కియోస్క్ పని చేయడం లేదు.

# ఆక్రమణలకు హద్దుల్లేవు

సూళ్లూరుపేట:నాయుడుపేట పట్టణానికి అత్యంత సమీపంలోని చెరువుపై అక్రమార్కుల కన్నుపడింది. రియల్టర్లు, ఇటుక బట్టీల నిర్వాహకులు, నేతలు కలిసి ఆక్రమిస్తున్నారు. భూముల ధరలు ఆకాశన్నంటుతుండటంతో కబ్జాదారులకు చెరువు బంగారమైంది. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు మీనమేషాలు లెక్కిస్తుండటంతో కొంచెం కొంచెం ఆక్రమిస్తూ చెరువు రూపురేఖలు మాయం చేస్తున్నారు. నాయుడుపేట– తిరుపతి జాతీయ రహదారిని ఆనుకుని పెళ్లకూరు మండల పరిధిలోని తాళ్వాయపాడు చెరువు సర్వే నంబరు 79 నుంచి 91 పరిధిలో 16.51 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అందులోనే ఎకరాలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని నిర్మించారు. ఆయకట్టు లేకపోవడంతో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. సమీపంలో రైతులు కొంతమేర ఆక్రమించి దున్నుకుంటున్నారు. మరోవైపు రియల్టర్లు, నేతలు కొంత ఆక్రమించి ఇంటి స్థలాలుగా విక్రయించేశారు. మరికొంతలో స్థానికులు చెత్తాచెదారం వేస్తున్నారు. ఇంకో వైపున్న భూమిలో ఇటుక బట్టీల నిర్వాహకులు పాగావేసి అందులోనే మోటార్లు ఏర్పాటు చేసి చెరువు నీటిని తోడేస్తున్నారు. ఇలా నాలుగు వైపులా ఆక్రమణలు కొనసాగడంతో చెరువు కుచించుకుపోయింది. ఇప్పటికే 10 ఎకరాల వరకు మాయమైనట్లు సమచారం. మిగిలిన భూమిని



మరికొందరు అనుభవంలో తీసుకుని కాజేసేందుకు యత్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో బహిరంగ మార్కెట్‌లో ఎకరం రూ.6 కోట్లు విలువ చేస్తుండగా ఇప్పటికే రూ.60 కోట్ల విలువైన స్థలం పరాధీనమైంది. మట్టికి గిరాకీ ఉండటంతో రూ.లక్షలు సొమ్ము చేసుకున్నారు. జలవనరులున్న ప్రాంతంలో ఆక్రమణలు ఉండరాదని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరికలు జారీ చేసింది. వీటిని స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదు. చెరువు కట్టను పటిష్ఠం చేసి సుందరీకరిస్తే పట్టణ వాసులకు ఆహ్లాదం అందుతుంది.

# వైకాపా నాయకుల దౌర్జన్యం.. కంది పంట ధ్వంసం

ముదిగుబ్బ : ముదిగుబ్బలో వైకాపా నాయకుల మధ్య ఆధిపత్యపోరు సాగుతోంది. వైకాపాకు చెందిన ఓ నాయకుడు కస్తూర్బా పాఠశాల సమీపంలో ఉన్న భూమిలో సాగు చేసిన కందిపంటను ఆ పార్టీకి చెందిన నాయకులే దౌర్జన్యంగా పొక్లెయిన్‌తో దున్నేయడమే ఇందుకు నిదర్శనం. రెవెన్యూ అధికారులు, పోలీసులు అటువైపు కన్నెత్తి చూడలేదు. ముదిగుబ్బ మండలంలోని గుంజేపల్లి పొలం సర్వే నం: 1190–1లో మొత్తం 3.24 ఎకరాల భూమి ఉంది. ఇది ప్రభుత్వ భూమి. 1974లో గాండ్లపెంట సాలమ్మ పేరుతో పట్టాపాసు పుస్తకం మంజూరు చేశారు. ఆమె మనువడు పెద్ద బాలముణి వైకాపాలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆ భూమిలో ఆయన సాగులో ఉన్నారు. వైకాపా నాయకుల ప్రమేయంతో రెవెన్యూ అధికారులు రెండేళ్ల క్రితం ఆన్‌లైన్ నుంచి పెద్దబాలముణి పేరును తొలగించారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో స్టే వచ్చింది. ఆరు నెలల క్రితం సాగులో 27 చీనీ చెట్లను వైకాపా నాయకులు తొలగించడంతో పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తేవడంతో ఆ మేరకు వెనక్కి తీసుకున్నారు. ఈ భూమి కోర్టు పరిధిలో ఉన్నా పదిహేను



మంది వైకాపా నాయకులు పొక్లెయిన్ తీసుకొచ్చి సాగులో ఉన్న కంది పంటను సగానికిపైగా దున్ని చదును చేయించారు. అనంతరం అక్కడే గుడిసెలు ఏర్పాటు చేశారు. వైకాపా నాయకులు దౌర్జన్యంగా పంట దున్నేస్తున్నారని బాధితుడు రెవెన్యూ, పోలీసులను కోరినా న్యాయం చేయడంలేదని వాపోయాడు. వీటిపై తహసీల్దారు నాగేంద్రను వివరణ కోరగా భూమి కోర్టు పరిధిలో ఉందని, దౌర్జన్యం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయమని చెప్పినట్లు తెలిపారు.

# అంతర్వేది ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

నరసాపురం:అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షిక దివ్య తిరుకళ్యాణ మహోత్సవాల్లో యాత్రికులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ అన్నారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాల సందర్భంగా యాత్రికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సబ్ కలెక్టర్ ఆలయ అధికారులు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మత్స్య, పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు లక్ష్మీ నరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలు జరుగుతాయన్నారు. శాఖల వారీగా సమీక్షించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని జిల్లాకు, సబ్ కలెక్టరు కార్యాలయానికి నివేదిక అందజేయాలన్నారు. ఈ నాలుగు రోజుల్లో యాత్రికుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నరసాపురం రేవు నుండి వశిష్ట గోదావరి మీదుగా తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి రేవుకు యాత్రికులు చేరుకుంటారన్నారు. అనుమతి ఉన్న ఉభయ గోదావరి జిల్లాల రేవుల పంట్లలో మాత్రమే యాత్రికులు రాకపోకలు సాగించేలా చూడాలని, పంట్లను ఒక్కసారి చెక్ చేసి ఫిట్‌నెస్



సర్టిఫికెట్ జారీచేయాలని తెలిపారు. రేవుల వద్ద గజఈతకారులను అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సబ్ కలెక్టరు ఆదేశించారు. తాగునీటికి ఇబ్బంది కలగకుండా వాటర్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలన్నారు. పడవల రేవు వద్ద అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. 60 బస్సు సర్వీసులు నడుపుతున్నామని ఆర్‌టిసి అధికారులు సబ్ కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి కె.రవి మనోహర ఆచారి, డిప్యూటీ డిఎంహెచ్ఒ ప్రసాద్, తహశీల్దార్ ఎంఎస్ ఫాజిల్, అధికారులు పాల్గొన్నారు.

# బిపి, షుగర్‌పై అప్రమత్తంగా ఉండాలి



యలమంచిలి:బిపి, షుగర్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని యలమంచిలి పిహెచ్‌సి డాక్టర్ వి.స్వరూప్ సూచించారు. చించినాడ అంగన్‌వాడీ సెంటర్లో స్వరూప్ ఆధ్వర్యంలో యలమంచిలి పిహెచ్‌సి సిబ్బంది గ్రామంలోని సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పెంచిన రోడ్ టాక్స్‌ను వెంటనే తగ్గించాలి

మంగళగిరి: ప్రభుత్వం పెంచిన రోడ్ టాక్స్ వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్ యూనియన్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రవాణా రంగంలో ఇప్పటికే గ్రీన్ టాక్స్‌ను భారీగా పెంచి భారాలు మోపారు అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో రవాణా పన్నులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కరోనా సమయంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా త్రైమాసికాల్లో పన్ను రద్దు చేయగా ఆంధ్రప్రదేశ్లో మాత్రం పన్నులు అధికం చేశారని విమర్శించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ రవాణా రంగం లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఇలాంటి రంగాలపై పన్నులు భారం పెంచడం వలన ప్రజలకు ఉన్న ఉపాధి కూడా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జెవి రాఘవులు, వై కమలాకర్, టి శ్రీరాములు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు కే ఏడుకొండలు, షేక్ సుభాని, సుబ్బారావు, బాలాజీ, షేక్ నాగుల్ మీరా, పాల్గొన్నారు. పెదనందిపాడు: సిఐటియు అనుబంధం, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ క్యాలెండరును



ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, డ్రైవర్లపై పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. బాడుగ కారులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలు ఆపటం సమంజసం కాదని తెలిపారు. రవాణా వాహనాలపై టాక్స్‌లు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు మండల నాయకులు డి. రమేష్ బాబు, చుక్కా యానాదులు, ఎం. రమణ, టి రామరాజు, కొత్త వెంకటశివరావు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో పెరుగుతున్న పందుల సమస్య



పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు పట్టణంలో పారిశుధ్య పరిస్థితులు మున్సిపాలిటీకి పెద్ద సమస్యగా మారింది . గత 4 సంవత్సరాలుగా మున్సిపల్ కౌన్సిల్ లేక పోవడం మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్య పెరిగిపోయింది.ప్రస్తుతం వైరస్ తో పందులు చనిపోవడంతో ప్రజలు తీవ్ర దుర్వాసనతో సతమతమ వుతున్నారు. రోజు 30 కు పైగా పందులు తీయడం పారిశుధ్య కార్మికులకు తీవ్ర సమస్య అయింది. 26 వ వార్డులో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద ఒకేసారి 3 పందులు చనిపోయాయి అంటే ఏ విధంగా చనిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. పందులు ఎందుకు వైరస్ తో చనిపోతున్నాయో అధికారులకు అర్థం కావడం లేదు. పందులు పెంచితే పెంపకం దారులకు ఆదాయం, చనిపోతే తమకు తీవ్ర సమస్య అవుతోందని పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చెందుతున్నారు. పందుల పెంపకం దారులు మున్సిపాల్, పోలీసులపై కూడా తిరగబడుతున్నారంటే ఆర్థికంగా ఎంత పటిష్టంగా ఉన్నారో అర్థమవుతుంది మున్సిపల్ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ తడి చెత్త పొడి చెత్త అంటూ ప్రజల నుంచి డబ్బులు గుంజి వసూలు చేస్తున్న పందుల సమస్య పెరుగుతుందే గాని తగ్గడం లేదు. వర్షాకాలంలో ప్రజలు డెంగ్యూ వంటి అనేక రోగాలతో లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. పాలకొల్లు మున్సిపల్ కొత్త కమిషనర్ గా శేషాద్రి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ సమస్యను ఎలా ఎదుర్కొంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కొనసాగుతున్న గజ దాడులు

సోమల: సోమల మండలం నంజంపేట పంచాయతీ ఊసలగడ్డ యానాదివాడ గ్రామంపై ఒంటరి ఏనుగుఅర్ధరాత్రి దాడిచేసి మూడు గుడిసెలను ధ్వంసం చేసి గుడిసెలలోని నిత్యావసర సరుకులు బియ్యం ఇతర వంట పాత్రలను చిందరవందర చేసి తీవ్ర నష్టాన్ని కలిగించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. యానాది వాడలో 30కుటుంబాల వారు గతంలో ప్రభుత్వం సాగుభూమి పంపిణీ చేయగా వారి భూమిలోనే గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. అటవీ సమీపప్రాంతంలో యానాదివాడ ఉండడం వల్ల ఒంటరి ఏనుగు అర్ధరాత్రి గ్రామంలో సంచరించి మూడు పూరి గుడిసెలను ధ్వంసం చేసింది. ఆ సమయంలో ఇంటిల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సిద్దయ్య, రామయ్య, భూదేవి అనే ముగ్గురి గుడిసెలను ఒంటరి ఏనుగు ధ్వంసం చేశాయి. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా యానాదులు ఇక్కడ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గతంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన సందర్భంగా రోడ్డు, విద్యుత్, సౌకర్యం గ్రామానికి అవసరం ఉందని తెలియజేయగా మంజూరు చేస్తామని తెలిపారని, ప్రస్తుతానికి రోడ్డు మంజూరైందని, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంత్రి దష్టికి సమస్యను తీసుకువెళ్లి వెంటనే విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అటవీశాఖ వారు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై అధికారులకు తెలియజేశారు. ఆ పై బాధితుల నుండి సమాచారాన్ని సేకరించి నష్టపరిహారం కోసం నివేదికలను సిద్ధం చేశారు. నిత్యావసర పంపిణీ కార్యక్రమంలో పంచా



యితీ కార్యదర్శి సబిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కడపనతం, గౌనితినేపల్లి రెవెన్యూకు సంబంధించిన పలువురి రైతుల పంటలను ఏనుగుల తొక్కి నాశనం చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామేగౌడుకు చెందిన మూడు ఎకరాలు, తులసీకుమార్‌కు చెందిన రెండు ఎకరాల మొక్కొజొన్న, ఎం. మనికి చెందిన 30 టెంకాయ చెట్లు, ఆరిష్ బాషకు చెందిన రెండు ఎకరాల అరటి పంట, లక్షీనారాయణకు చెందిన మూడు ఎకరాలు కంది పంట, వెంకటస్వామికి చెందిన కంది పంటలను తొక్కినాశనం చేశాయి. దీని వలన రూ.10లక్షల పైగా నష్టం వాటిల్లింది. గ్రామాల్లోకి ఏనుగులు రావడం ఎక్కువ్వడంతో అటవీ సమీపప్రాంత ప్రజలు భయందోళనతో బతుకుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

## చలాన్లకే పరిమితమైన

# డ్రంక్ అండ్ డ్రైవ్!




హైదరాబాద్ : మద్యం తాగి వాహనం నడిపితే ఏం జరుగుతుందో కళ్లముందే కనిపిస్తోంది. ఆల్కహాల్ తీసుకొని డ్రైవింగ్ చేయడం వల్ల ఎన్నో కుటుంబాలు ఛిద్రమయ్యాయి. మరెన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబం జీవితాంతం కష్టాలనెదుర్కొన్నట్లే..! గారాభంగా పెంచుకున్న కొడుకు పోతే కడుపుకోత మిగిల్చినట్లే..! అయితే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా.. మద్యం తాగి వాహనం నడపకుండా పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా.. తాగిన వారు వాహనం నడపడం మానడం లేదు. పోలీసులు విధించే శిక్షలకు భయపడడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో రాష్ట్రంలో మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన వారెందరు..? ఇలా డ్రైవ్ చేసి ఎంతమంది ప్రాణాలు తీసి జైలు పాలయ్యారు..?మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే 304 పార్ట్ 2 కింద కేసు నమోదు చేస్తారు. ఇలా మద్యం తాగి నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారు తెలంగాణలో 50 వేలకు పైగానే ఉన్నారు. ఒక్క సైబరాబాద్ పరిధిలోనే 36వేల కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 6 వేల 588 ఉండగా.. రాచకొండ పరిధిలో 8 వేల 121 కేసులు నమోదయ్యాయి. వీరిలో రెండోసారి పట్టుబడిన వారూ ఉన్నారు. కాగా కొంతమందికే శిక్ష పడినట్లు తెలస్తోంది. దీంతో మందుబాబుల ఆగడాలు ఆగడం లేదు. ఫైన్లు శిక్షల పేరుతో భయ పెట్టినా పీకలదాక మద్యం సేవించి వాహనం డ్రైవ్ చేస్తున్నారు. వారు పట్టుబడడమే కాకుండా ఇతరుల ప్రాణాలు తీస్తున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 36 వేల 512 మందిలో 27 వేల 600 మంది రెండోసారి పట్టుబడ్డారు. ఈ కమిషనరేట్ పరదిధిలో ఈ ఏడాది 3989 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో 759 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే వీటిలో డ్రంక్ చేసి డ్రైవ్ చేయడం వల్ల జరిగిన ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు డ్రంకెన్ డ్రైవ్ కేసుల నమోదులో 12 వేల వీగిపోగా 26 వేల కేసులు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. దీంతో మందుబాబులు రెచ్చిపోతున్నారు. రాచరకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో 618 మంది మరణించారు. ఇందలో 40 శాతం డ్రంకెన్ డ్రైవ్ ప్రమాద కేసులే ఉన్నాయి. ఈ సంవత్సరం మొత్తం 8121 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. 15 మంది డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేశారు. గత ఏడాది 3923 ఉండగా ఆ సంఖ్య రెట్టింపయింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 25 వేల 453 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. గత ఏడాది 6 వేల 588 ఉండగా ఈసారి నాలుగు రేట్లు పెరిగాయి. ఇందులో 10109 కేసు ఫైల్ చేయగా 206 మందికి జైలు శిక్ష పడింది. 25 మంది డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేశారు. 86 మందిపై 304 పార్ట్ 2 కింద కేసులు నమోదు చేసినా ఏఒక్కరికీ శిక్ష పడలేదు. అయితే పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా మద్యంబాబులు వాహనాలు నడపడం ఆపడం లేదు. ఫైన్లు శిక్షలు నామమాత్రంగా ఉండడంతో వాటిని పట్టించుకోవడం లేదు. అయితే మరింత కఠినంగా చర్యలు తీసుకోవాలని కొందరు కోరుతున్నారు. ప్రత్యేక డ్రైవ్ పేరుతో చలాన్లు విధిస్తున్నా రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు మరిన్నీ పెరుగుతున్నాయి గానీ.. తగ్గడం లేదు.

# చెట్టు కింద కారు....రాజావారు బేజారు



**అమరావతి:** కారు షికారు హుషార్. ఈ మూడింటినీ కలిపితే అద్భుతమైన కవిత అవుతుంది. షి ఉంటే షికార్ అన్నారు వెనకటికి ఒక సినీ కవి. కారు ఉన్నా కూడా షికారే. మరి అలాంటి ఇలాంటి కారు కాదు ఇన్నోవా కారే ఇచ్చి స్వారీ చేయమంటే సారీ అంటున్నారు పూసపాటి రాజావారు. ఇంతకీ ఆ స్టోరీ ఏంటి అంటే భలే ఇంటరెస్టే మరీ. రాజు గారు రాజకీయాల్లో రాటుతేలిన నాయకుడు. కేంద్రంలో మంత్రిగా నాలుగేళ్లకు పైగా కీలకమైన శాఖను చూసిన సమర్ధుడు. ఇక ఏ అధికార పదవీ లేకపోయినా ఆయన వంశం నుంచి వారసత్వంగా వచ్చిన పదవులే చాలు. అవే ఎన్నో రెట్లు మిన్న. ఏకంగా నూటా ఎనిమిది దేవాలయాలకు పూసపాటి రాజులు ధర్మకర్తలు. అందులో సింహాచలం ఆలయం ఒకటి. ఉత్తరాంధ్రాలో సుప్రసిద్ధి సాధించిన ఆలయం ఇది. దీనికి చైర్మన్ గా గత ఆరేళ్ళుగా అశోక్ వ్యవహరిస్తున్నారు. మధ్యలో వైసీపీ సర్కార్ సంచయితను తెచ్చి అక్కడ కూర్చోబెట్టి అశోక్ ని ఇబ్బంది పెట్టింది. గత ఏడాది మార్చిలో ఈ రచ్చ స్టార్ట్ అయింది. అయితే దాని మీద కోర్టుకు వెళ్ళి మరీ న్యాయపరంగా రాజుగారు తన హక్కులను సాధించుకున్నారు. దాంతో ఆయనే సింహాచలం ఆలయ చైర్మన్ గా ఉంటున్నారు. కానీ ఆయనకు సింహాచలం దేవస్థానం చైర్మన్ హోదా కోసం ఒక ఇన్నోవా కారుని సమకూర్చింది. అయితే అది ఏమాత్రం సులభంగా రాలేదు. దాని మీద ఆయన అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు దేవస్థానం ఈవోకు రాసిన మీదట ఇన్నోవా కారుని పంపారు. అయితే ఇంత వత్తిడి మీద తెచ్చుకున్న ఇన్నోవా కారు ఎక్కాలంటేనే రాజు గారుకు బేజారు అవుతోందిట. దానికి కారణం ప్రస్తుత ప్రభుత్వం తనను టార్గెట్ చేసింది అన్న భావనతోనే. నిజానికి అయిన దానికీ కాని దానికీ కూడా దేవాలయాల మీద ప్రభుత్వం వివాదాలను రాజేస్తోంది అని రాజు గారి అనుచరులు అంటున్నారు. దానికి లేటెస్ట్ ఉదాహరణ రామతీర్ధం ఘటనే. చక్కంగా రాజు గారిని ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆహ్వానించి ఉంటే ఏ గొడవా ఉండేది కాదు కానీ ఆయన ఇగో హర్ట్ చేయాలని ఆయన్ని ఇబ్బంది పెట్టాలని చూడడం వల్లనే రాజావారు కూడా కాస్త దూకుడు చేయాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే నాలుగు నెలల క్రితం రాజు గారికి సింహాచలం దేవస్థానం ఇచ్చిన ఇన్నోవా కారుని ఆయన వాడకుండా తన బంగ్లా చెట్టు కిందనే ఖాళీగా ఉంచేశారు. ఏ కార్యక్రమం అయినా కూడా తన సొంత వాహనంలోనే వెళ్తున్నారు. దానికి కారణం ఏంటి అన్నది ఆయన సన్నిహితుల ద్వారా తెలిసినది వింటే షాక్ అవాల్సిందే. మొదట ఇన్నోవా కారు పంపించి దాని మీద సింహాచలం దేవస్థానానికి చెందినది అని నిబంధలన మేరకు రాయకుండా వదిలేశారు. ఇదేంటి అని అడిగితే ప్రభుత్వ వాహనం అని స్టిక్కర్ ఒకటి అతికించారుట. దాంతోనే ఆ కారు వద్దు అని రాజా వారు అనుకుంటున్నారుట. ప్రభుత్వ వాహనం అని రాయడం నిబంధలనకు విరుద్ధం. ఎందుకంటే దేవస్థానం చైర్మన్ అన్నది నేరుగా ప్రభుత్వానికి చెందినది కాదు కేవలం ప్రభుత్వ నియంత్రణలో ఉన్నది మాత్రమే. దాంతో ఏ విధంగానూ నిబంధనలకు వీలు కాని ప్రభుత్వ వాహనం స్టిక్కర్ అతికించుకుని తాను ప్రయాణిస్తే దాని మీద కొత్త రభస చేస్తారని కేసులు కూడా పెట్టి టార్గెట్ చేస్తారన్న అనుమానాలు ఏవో రాజు గారిలో ఉన్నాయట. అందుకే దాని మానాన అలా చెట్టు నీడన వదిలేశారట. ఇక్కడ ఒక ముచ్చట చెప్పుకోవాలి. సంచయిత చైర్మన్ గా ఉన్నపుడు చైర్మన్ దేవస్థానం అని స్టిక్కర్ పెట్టి మరీ నెలకు రవాణా ఖర్చుల కింద డెబ్బై అయిదు వేల రూపాయలు ఇచ్చేవారట. మరి రాజకీయంగా చూస్తే రాజు గారి మీద ఏదో టార్గెట్ ఉందనే కదా ఇదంతా అంటున్నారు అనుచరులు. సో ఇన్నోవా కారుకో దండం అనేయడానికి ఇదే రీజన్ అని వారు చెబుతున్నారు.

# మిషన్ 70 దిశగా అడుగులు

హైదరబాద్, : మిషన్ 70. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ ముందున్న టార్గెట్. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు కమలనాథులు. కొన్నిచోట్ల ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారట. ఇంఛార్జుల వేటలో పడినట్టు చెబుతున్నారు.తెలంగాణలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలుంటే.. బీజేపీ బలం ముచ్చటగా ముగ్గురు ఎమ్మెల్యేలు. అందులో రెండు ఉపఎన్నికల్లో గెలిచినవే. 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయిన స్థానాలు ఎక్కువే. అయితే ఉప ఎన్నికల్లో గెలిచామన్న ధీమానో ఏమో.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం బీజేపీదే అని భారీ ప్రకటనలు చేస్తున్నారు కమలనాథులు. వచ్చే ఎన్నికల్లో 70 చోట్ల గెలిచి అధికారంలోకి వస్తామని బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ తరుణ్ చుగ్ ప్రకటించారు. ఆ స్టేట్ మెంట్ పార్టీ నేతలకు.. శ్రేణులకు ఉత్సాహం తీసుకొచ్చి ఉండొచ్చు. కానీ.. నేల విడిచి సాము చేస్తే ఎలా అన్నదే పార్టీలో కొందరి వాదన. 70ని రీచ్ కావాలంటే ఏం చేయాలన్న దానిపై బీజేపీ నేతలు దృష్టి పెట్టారు. దీంతో క్షేత్రస్థాయిలోని విషయాలను వారిని భయపెడుతున్నట్టు సమాచారం. వారి ఆలోచనలు.. చర్చలు 119 నియోజకవర్గాల్లో కీలకమైన 31 ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాల దగ్గర ఆగిపోయింది. ఈ 31 నియోజకవర్గాల్లో 19 ఎస్సీ, 12 ఎస్టీ సెగ్మెంట్లు. ఇవి కాకుండా ఓఎం పాగా వేసిన నియోజకవర్గాలు 7. వెరసి 119లో 38 నియోజకవర్గాలు బీజేపీకి దూరంగానే ఉన్నాయి. మిగిలిన 81లో ఎన్ని బీజేపీకి వస్తాయన్నది ఒక ప్రశ్న. అందుకే 31 రిజర్వ్డ్ నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు బీజేపీ నేతలు.ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో బీజేపీ బలోపేతం కాకపోతే.. 31లో మెజారిటీ సీట్లు కైవశం చేసుకోకపోతే మిషన్ 70 కష్టమన్నది కాషాయ శిబిరంలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇప్పటి నుంచే ఆ 31 స్థానాలపై కసరత్తు చేయాలనే అభిప్రాయా నికి వచ్చారట. ముందుగా ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాల్లో బలమైన నేతలను ఇంఛార్జులను ఎంపిక చేయడం కమలనాథులకు పెద్ద సవాల్. అందుకే ఎస్సీ నియోజకవర్గాలకు చెందిన బీజేపీ నేతలు.. ఆ సామాజికవర్గానికి చెందిన ప్రముఖులతో ఒక వర్క్‌షాప్ పెట్టాలనే ఆలోచన పార్టీలో ఉందట. అంతేకాదు.. రెగ్యులర్‌గా అక్కడ పార్టీ కార్యక్రమాల స్పీడ్ పెంచాలనే నిర్ణయానికి వచ్చారట.కేవలం పార్టీ కార్యక్రమాలను పెంచడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో బలమైన నాయకులను బీజేపీలోకి తీసుకొచ్చే పనిపై కసరత్తు చేస్తున్నారు. అక్కడ ప్రభావం చూపగలిగే ఇతర సామాజికవర్గాల నేతలకు కషాయ కండువా కప్పేపని కొందరికి అప్పగించారట. అమిత్ షా త్వరలో రాష్ట్రానికి వచ్చి రెండురోజులు ఉంటానని చెప్పడంతో.. ఆ సమయాన్ని పెద్ద నాయకుల చేరికకు ఉపయోగించే ఆలోచన ఉన్నట్టు తెలుస్తోంది. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తితో ఉన్న నాయకులతో టచ్‌లోకి వెళ్లారట. అయితే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఇప్పుడు ఆదరాబాదరాగా నిర్ణయం తీసుకోవడం కంటే.. ఆ పనేదో ముందు నుంచీ చేసి ఉంటే ఇప్పటికే మంచి ఫలితాలు వచ్చేవన్నది పార్టీలో కొందరి అభిప్రాయం. మరి.. ఈ కొత్త టాస్క్‌లో తెలంగాణ కమలనాథులు ఎంత వరకూ సక్సెస్ అవుతారో చూడాలి.

# 'ఒమిక్రాన్'కు మందుపై ఆనందయ్య క్లారిటీ

**అమరావతి:** ప్రపంచ దేశాలను వణికిస్తున్న ఒమిక్రాన్ వైరస్ కు విరుగుడు మందు నెల్లూరుకు చెందిన ఆయుర్వేద నిపుణుడు ఆనందయ్య వద్ద ఉందంటూ ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై మీడియాలో పలు కథనాలు వచ్చాయి. దీంతో ఆయనకు నెల్లూరు జాయింట్ కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. తాజాగా ఒమిక్రాన్ కు మందు విషయంపై ఆనందయ్య స్పందించారు. తాను ఒమిక్రాన్ కు మందు అని చెప్పలేదని తెలిపారు. ఒమిక్రాన్, కరోనా ఏ వైరస్ అయినా నయం చేసే లక్షణం తన మందులో ఉందని చెప్పానని తెలిపారు. జాయింట్ కలెక్టర్ నోటీసులు ఇచ్చింది వాస్తవమేని తెలిపారు. జేసీ నోటీసులపై త్వరలో వివరణ ఇస్తానని చెప్పారు. తనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరం లేదన్నారు. గతంలో అడగలేదు, ఇకపై కోరేది లేదని ఆనందయ్య స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలో మందు పంపిణీకి వ్యవతిరేకంగా తీర్మానం ఎందుకు చేశారో తెలియదన్నారు. తన మందు తీసుకున్న వారిలో చాలా మందికి కరోనా నయమైందని చెప్పారు. మరోవైపు నెల్లూరు జిల్లా కృష్ణపట్నంకు చెందిన ఆనందయ్య కరోనా మందుతో ఫేమస్ అయ్యారు. ఒమిక్రాన్ నివారణకు ఆనందయ్య సిద్ధం చేసిన మందుపై రగడ కొనసాగుతోంది.

ఆ ఔషధానికి అనుమతులు లేవని ఆయుష్ చెబుతోంది. ఈ క్రమంలోనే ఆనందయ్యకు నోటీసులు జారీ చేశారు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్. ఓమిక్రాన్ కు ఆనందయ్య మందు అని వచ్చిన ప్రకటనపై వివరణ ఇవ్వాలని కోరారు. మందు పంపిణీకి ఎలాంటి అనుమతులు ఉన్నాయో తెలపాలని ఆదేశించారు. అనుమతులు లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా పూర్తి సమాచారంతో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే.. ఆనందయ్య ఇంటి ముందు స్థానికులు ధర్నాకు దిగారు. మందు పంపిణీ చేయొద్దని ఆందోళన చేపట్టారు. మందు పంపిణీ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వేలమంది ఇక్కడికి రావడం వల్ల తమకు కరోనా సోకుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒమిక్రాన్‌కు మందు కనిపెట్టినట్లు అసత్యం ప్రచారం చేస్తున్నారని ఆనందయ్యపై మండిపడ్డారు.

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

ఆసిఫాబాద్: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని అగ్రసేన్ భవన్ లో బీజేపీ సిర్పూర్ టీ నియోజకవర్గ స్థాయి శిక్షణ శిబిరం సమావేశం లో బీజేపీ రాష్ట అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం 317 జో ని రద్దు చేసి బదిలీల ప్రక్రియ ను పునరాలోచించాలి కొమురం భీం జిల్లా నిర్యుదోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని రాష్ట్రం కోసం పోరాటం చేస్తే స్వరాష్ట్ర మన తెలంగాణ రాష్ట్రంలో లో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ధర్నాలు రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు బదిలీల ప్రక్రియ లో భర్త ఒక చోట భార్య ఇంకోచోట ఉన్న పరిస్థితి, వ్యవసాయ చట్టం కింద ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందని శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు కార్యక్రమంలో లో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏలూరు సీఐ
## బాల రాజాజీపై సస్పెన్షన్ వేటు
### యువతిపై అత్యాచార ఆరోపణలు
### మరింత లోతుగా విచారిస్తున్న అధికారులు

ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సీఐ బాల రాజాజీపై సస్పెన్షన్ వేటు పడింది. ఓ యవతిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకు న్నారు. నగరానికి చెందిన ఓ యువతితో కొద్ది రోజులుగా సన్నిహితంగా ఉంటున్నసీఐ.. ఆమెపైఅత్యాచారం చేసిబెదిరించినట్లు ఉన్నతాధికా రులకు తెలిసింది. ఈ ఘటనపై ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ విచారించారు. నివేదిక అందజేసిన గంటల వ్యవధిలోనే సీఐను సస్పెండ్ చేస్తూ.. డీఐజీ మోహనరావు ఉత్వర్వులు జారీ చేసినట్లు తెలిసింది. మరింత లోతుగా విచారణ..: సీఐ రాజాజీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. సీఐ హనీట్రాప్‌లో పడినట్లు సమాచారం. తంగెళ్లపాడుకు చెందిన ఓ యువతి.. సీఐతో పరిచయం పెంచుకుంది. ఈ పరిచయం కాస్తా.. లాడ్జీల్లో ఏకాంతంగా గడిపే స్థాయికి చేరింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో విషయం బట్టబయలు అయింది. అయితే సీఐ రాజాజీ తాను వేరే జిల్లాకు బదిలీపై వెళతానని అధికా రులకు చెప్పుకుని.. ఈ విషయం రాద్దాంతం కాకుండా చూసుకున్నా రు. అయితే ఆయన మళ్లీ ఏలూరు నియోజకర్గంలోనే పోస్టింగ్ కోసం యత్నించడంతో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. కొందరు యువతిని రెచ్చగొట్టడంతో సీఐపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై అధికారులు పూర్తిగా విచారిస్తున్నారు.



# చేనేత రంగానికి కేంద్రం ఉరి

### జిఎస్టీ పెంపుతో వస్త్రపరిశ్రమకు గడ్డుకాలం
### 12శాతం జిఎస్టీతో ఆందోళనలో వ్యాపారులు



విజయవాడ, : కేంద్రం జిఎస్టీ వసూళ్లపై తీసుకుంటున్న నిర్ణయాలు వస్త్ర వ్యాపారు లకు శరాఘాతంగా మారాయి. జనవరి 1నుంచి వస్త్రాలపై ప్రస్తుతం ఉన్న 5 శాతం జీఎస్టీని ప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పటివరకు కాటన్ ఫ్యాబ్రిక్ వస్త్రాలపై ఐదు శాతం ఉన్న జీఎస్టీ జనవరి 1 నుంచి పన్నెండు శాతం, సింథటిక్ ఫ్యాబ్రిక్, ఆర్టిఫిషియల్ యార్న్‌లపై ఐదు శాతం ఉన్న జీఎస్టీని పన్నెండు శాతానికి పెంచారు. గార్మెంట్స్‌పై ఐదు శాతం ఉన్న జీఎస్టీ పన్నెండు శాతానికి, డైయింగ్, ప్రింటింగ్ టెక్స్‌టైల్ ఉత్పత్తులపై కూడా ఐదు శాతం ఉన్న జీఎస్టీని పన్నెండు శాతానికి పెంచేశారు. ఇప్పటికే ఆకాశాన్నంటిన వస్త్రాల ధరలు వచ్చే నూతన సంవత్సర ప్రారంభం రోజు నుంచి మరింతగా పెరగను న్నాయి. ఈ భారం వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అటు ప్రజలు కూడా జిఎస్టీ దెబ్బలకు తట్టుకోలేనంతగా నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడింది. జనవరి 1నుంచి జీఎస్టీ పోటు పెంపుతో వస్త్ర వ్యాపారాలూ కళతప్పనున్నాయి. అంతేకాదు కొత్త సంవత్సరం నూతన వస్త్రాలతో దుకాణాలు కళకళలాడడం ఆనవాయితీ. కానీ రానున్న దీంతో పెరిగిన ధరలతో సేల్స్ ఉండ దనే భయంతో వ్యాపారులు కొత్త సరుకు రప్పించలేదు. పెరిగే జీఎస్టీ వల్ల వినియోగదారుడిపై అదనంగా ఏడు శాతం పన్ను పడుతున్నా, వ్యాపారుల లాభం మార్జిన్ కలిపితే పదిశాతం వరకు వస్త్రాల ధరలు పెరగనున్నాయి. దీంతో బిజినెస్ పెద్దగా ఉండదనే ఉద్దేశంతో సరుకు తెప్పించడం తగ్గించామని వస్త్రవ్యాపారులు పేర్కొన్నారు. జిల్లాల్లోని వస్త్ర దుకాణాల్లో ఇప్పటికే ఉన్న స్టాకును జనవరి 1నుంచి జీఎస్టీ పెంచి విక్రయించడానికి లేదు. దీంతో ఈనెల 31లోపు పాతస్టాకుపై వ్యాపారం చేసి నాలుగు డబ్బులు సంపాదించుకోవడం కోసం ఎక్కడికక్క డ షాపులు ఆఫర్లు ప్రకటించాయి. ఒకరకంగా చెప్పాలంటే న్యూఇయర్ పేరుతో జరిగే కోట్ల లావాదేవీలపై ఒమైక్రాన్ ముప్పు, జీఎస్టీ తీవ్రంగా ప్రభావం చూపుతు న్నాయి. నూతన సంవత్సరంలో వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం విధించనున్న 12శాతం జీఎస్టీ వల్ల ధరలు అనూహ్యంగా పెరుగనున్నాయి. ఫలితంగా వినియోగదారులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా లక్షలాది చేనేత కుటుంబాలు ఆధారపడ్డ చేనేత రంగంపై జీఎస్టీ తీవ్ర ప్రభావం చూపనుంది. ఇప్పటి వరకు వస్త్రాలపై ఐదుశాతం ఉన్న జీఎస్టీని జనవరి 1వ తేదీ నుంచి 12 శాతానికి పెంచి అమలు చేయడం వల్ల సంక్రాంతి నేపథ్యంలో కొనుగోలుదారులకు పెనుభారం కానుంది. ఇప్పటికే జీఎస్టీతో వస్త్రాల ధరలు అధికమయ్యాయి. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అటు వస్త్ర వినియోగదారులకు, ఇటు వ్యాపారులకు పెనుభారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వస్త్ర వ్యాపారులు పలుచోట్ల ఆందోళనలకు దిగుతున్నారు. ముఖ్యంగా చేనేతపై ఐదుశాతం ఉన్న జీఎస్టీని పన్నెండు శాతానికి పెంచడం వల్ల నూలు, జరీ, రసాయనాల ధరలు పెరిగిపోయి సహకార సంఘాల్లో కానీ, ప్రైవేటు మాస్టర్ వీవర్స్ కానీ చేనేత కార్మికులకు పని కల్పించలేని దుస్థితి నెలకొంటుందని చేనేత వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి వస్త్రాలపై ఎటువంటి పన్నులు వేయకూడదని నాటి స్వాతంత్య సమరయోధులు ప్రభుత్వాలకు సూచించినప్పటికీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పన్నులు పెంచింది. ఫలితంగా చేనేత రంగంపై ఆధారపడి జీవించే వారికి ఉపాధి కరువయ్యే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలు నూతన వస్త్రాల కొనుగోలుకు మక్కువ చూపుతారు. ఈ పరిస్థితుల్లో రేట్లను అనూహ్యంగా పెంచడం వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి తగ్గి వస్త్ర, వాణిజ్య, వ్యాపార రంగం కుదలయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ ఆధ్వర్యంలో వ్యాపారులు జీఎస్టీ పెంపుదలకు నిరసన తెలిపారు. ముఖ్యంగా చేనేత వస్త్ర పరిశ్రమకు ఆయువుపట్టుగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంఘాలు, కార్మికులు పెరిగిన జీఎస్టీని తగ్గించాలంటూ ఆందోళనకు సిద్ధమవుతున్నారు. మంత్రి కెటిఆర్ కూడా కేంద్రం తీరుపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వస్త్రాలపై జీఎస్టీని 12శాతానికి పెంచడం వల్ల ప్రజలపై మరింత భారం పడుతుంది. ఇప్పటికే వున్న ఐదు శాతంతోనే తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. జీఎస్టీ పెరగడం వల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. వస్త్ర వ్యాపారం టర్నోవర్ తగ్గడంతో పాటు ఖర్చులు పెరిగిపోతున్నాయి. వస్త్రాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని వ్యాపారులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వస్త్రాలపై 12శాతం జీఎస్టీ విధింపుతో చేనేత రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికే రంగు, రసాయనాలు, నూలు ధరలు విపరీతంగా పెరిగిపోవడం, కార్మికులకు ఉపాధి కల్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి. చేనేత రంగాన్ని ఉద్ధరించాలనుకుంటే జీఎస్టీని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఏ హీరో చేయని పని చేసిన నాని



నేచురల్ యాక్టింగ్తో టాలీవుడ్ లో ప్రత్యేకమైన ఇమేజ్ను సొంతం చేసుకున్న హీరో నేచురల్ స్టార్ నాని. కెరీర్ ప్రారంభం నుంచి వరుస పెట్టి సినిమాల మీద సినిమాలు చేస్తున్న ఈ యంగ్ హీరో.. ఈ మధ్య కాలంలో మరింత ఉత్సాహంతో కనిపిస్తూ స్పీడు పెంచేశాడు. దీనికి తోడు ఇటీవల దసరా మూవీ తో భారీ హిట్ కొట్టాడు. దీంతో తన క్రేజ్ ను నేషనల్ రేంజ్ కు పెంచుకున్నాడు. 'దసరా'తో పాన్ ఇండియా విజయాన్ని ఖాతాలో వేసుకున్న నాని.. కొద్ది రోజుల క్రితమే తన 30వ సినిమా ను కూడా ప్రకటించాడు. శౌర్యూవ్ అనే దర్శకుడు తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి సంబంధించిన ఓ వీడియో ను కూడా విడుదల చేశారు. అందులో ఈ చిత్రం తండ్రి కూతురు సెంటిమెంట్ తో వస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇక ఈ మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయింది. నాని 30వ సినిమా కు సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతూ వస్తోంది. ఇప్పటికే ముంబై గోవా తదితర ప్రాంతాల్లో ఈ సినిమా షెడ్యూళ్ల ను వెంట వెంటనే పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు కూడా మరింత స్పీడు గా చిత్రీకరణ చేస్తోన్నారు. దీంతో ఈ మూవీ అనుకున్న సమయం కంటే ముందుగానే షూటింగ్ను పూర్తి చేసుకోబోతుందని తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది. నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న ఈ సినిమా అనుకున్న సమయం కంటే ఒక నెల ముందుగానే షూట్ పూర్తి చేసుకోవడం వల్ల.. నిర్మాతలు అంచనా వేసుకున్న బడ్జెట్ కంటే తక్కువ ఖర్చే అవుతుందని తెలిసింది. అంతేకాదు పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు ప్రమోషన్స్కు కూడా చాలా సమయం మిగిలబోతుందట. దీంతో నాని పనితనాన్ని అందరూ మెచ్చుకుంటున్నాని టాక్. సాధారణంగా ఈ మధ్య కాలంలో వచ్చే ఎలాంటి సినిమా అయినా అనుకున్న సమయం కంటే లేటుగానే వస్తున్నాయి. అందులోనూ స్టార్ హీరోలు అయితే మరింత ఆలస్యం చేస్తోన్నారు. అలాంటిది నాని ఇప్పుడు స్పీడుగా షూట్ చేయడం నిజంగా గ్రేట్ అనే చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై మోహన్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా చేస్తోంది. ఇందులో బేబీ కియారా ఖన్నా నాని కూతురి పాత్ర ను పోషిస్తోంది. ఈ సినిమా కు హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

# బింబిసార 2... మూడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్



నందమూరి కళ్యాణ్ కెరీర్ లో వరుసగా ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న సమయంలో దక్కిన పెద్ద రిలీఫ్ 'బింబిసార'. వశిష్ఠ దర్శకత్వంలో వచ్చిన బింబిసార సినిమా మంచి వసూళ్లు సొంతం చేసుకుని కమర్షియల్ గా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే.బింబిసార సక్సెస్ అయిన నేపథ్యంలో సెకండ్ పార్ట్ ఉంటుందని ప్రకటించారు. అయితే దర్శకుడు వశిష్ఠ ఇతర కమిట్మెంట్స్ తో బిజీ గా ఉంటున్న కారణంగా ఆయన బింబిసార 2 కి దర్శకత్వం వహించడు అంటూ తేలిపోయింది. ఆ విషయాన్ని ఆఫ్ ది రికార్డ్ నందమూరి కళ్యాణ్ రామ్ తెలియజేశాడు.. అంతే కాకుండా వశిష్ఠ కూడా సీక్వెల్ కి దర్శకత్వం వహించబోవడం లేదు అంటూ తేల్చి చెప్పాడు. తాజాగా ఈ సీక్వెల్ గురించి మూడు ఆసక్తికర విషయాలు ప్రచారం జరుగుతోంది. మొదట విషయానికి వస్తే ఈ సినిమా కు వశిష్ఠ దర్శకత్వం వహించక పోవచ్చు కానీ స్క్రిప్ట్ వర్క్ లో క్రియాశీలకంగా వ్యవహరించబోతున్నాడు. బింబిసార 2 సినిమా కి స్క్రిప్ట్ ను వశిష్ఠ అందించేందుకు ఒప్పుకున్నారట. ఇక ఈ సినిమా యొక్క నిర్మాణ భాగస్వామిగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ జాయిన్ అవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ తో కలిసి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ భారీ బడ్జెట్ తో బింబిసార 2 ను నిర్మించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక మరో ఆసక్తికర విషయం ఏంటి అంటే ప్రస్తుతం కళ్యాణ్ రామ్ చేస్తున్న సినిమాలు పూర్తి అయిన వెంటనే మొదలు పెట్టబోతున్నారు. వచ్చే ఏడాది సినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారట. ఈ ఏడాది చివరి వరకు ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేయాలని భావిస్తున్నారట.

# హాలీవుడ్ సినిమాకు సమంత గ్రీన్ సిగ్నల్..



పన్నెండేళ్ల క్రితం పదహారేళ్లకు పై బడిన ఏ అబ్బాయిని కదిలించినా సమంత నామమే జపం చేశారు. అంతలా 'ఏ మాయ చేశావే' సినిమాతో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకుంది సామ్. ఆ తర్వాత 'బృందావనం', 'దూకుడు', 'ఈగ' వరుస పెట్టి బ్లాక్ బస్టర్ సినిమాలతో ఒక్క సారిగా స్టార్ హీరోయిన్ అయిపోయింది. టాలీవుడ్ హీరోలకు లక్కీ చార్మ్ అయిపోయింది. దాదాపు దశాబ్ద కాలం పాటు దక్షిణాది అగ్ర హీరోయిన్గా సమంత చక్రం తిప్పింది. ఇక ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్తో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ తెచ్చుకుంది. త్వరలో విడుదల కానున్న సిటాడెల్ వెబ్ సిరీస్తో సామ్ క్రేజ్ మరింత పెరగడం ఖాయం. ఇప్పటికే విడుదలైన ఆమె పోస్టర్ కు దక్షిణాది ఆడియెన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.ఇక తాజాగా ఈ చెన్నై సొగసరి హాలీవుడ్ ప్రాజెక్ట్ ఓకే చేసింది. అంతేకాకుండా ఈ సినిమాకు' చెన్నై స్టో?రీ' అనే టైటిల్ కూడా ఖరారైనట్లు సమాచారం. పలు హాలీవుడ్ టెలివిజన్ షోలకు పనిచేసిన ఫిలిప్ జాన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడు.
ఇంగ్లాండ్ నటుడు వివేక్ కల్రా హీరోగా నటించనున్నాడు. ఇక ఈ సినిమా కథ మొత్తం లండన్లో స్థిరపడ్డ భారతీయ మూలాలున్న ఒక ఇంగ్లీష్ యువకుని చుట్టు సాగుతుందట. హీరో తన తండ్రిని వెతుక్కుంటూ చెన్నై వస్తాడు. అక్కడ తనకి ఓ అమ్మాయి పరిచయం అవుతుంది. హీరో తండ్రిని వెతకడానికి హీరోయిన్ సాయం చేయడానికి ఒప్పుకుంటుంది. తర్వాత వాళ్లిద్దరి మధ్య ఏం జరిగింది అన్న ఇతివృత్తంతో ఈ సినిమా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతన్న ఈ సినిమాను విల్ మచిన్ నిర్మిస్తున్నాడు.

# కోలీవుడ్ లో విలన్ గా సునీల్!



సునీల్ కెరీర్ మళ్లీ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. వచ్చిన అవకాశాలు అందుకుంటూ గాడి తప్పిన బండిని మళ్లీ పట్టాలెక్కించి వేగం పెంచే పనిలో ఉన్నాడు. స్టార్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొనసాగుతూనే చిన్న సినిమాల్లో నూ నటిస్తున్నాడు. పాత్ర ఏదైనా? నో అనకుండా చేస్తున్నాడు. 'పుష్ప' సినిమా తో తన లో కొత్త యాంగిల్ ని పరిచయం చేసిన సంగతి తెలిసిందే. ప్రతి నాయకుడి పాత్ర లో ఆద్యంతం ఆకట్టుకు న్నాడు. విలన్ గానూ మెప్పించగలడని నిరూపించుకున్నాడు. ఆ సినిమా తో పాన్ ఇండియాలో గుర్తింపు దక్కింది. ఇప్పుడా క్రేజ్ తో నే కోలీవుడ్ లో సైతం విలన్ గా నటించడానికి రెడీ అయినట్లు తెలుస్తోంది. తెలుగు నటి అంజలి ప్రధాన పాత్రలో 'ఈగై' అనే సినిమా తెరకెక్కుతోంది. ఇదొక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జానర్ సినిమా. తెలుగు..తమిళ్ లో ఈ చిత్రాన్ని అశోక్ వేలాయుధన్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో ప్రతినాయకుడి పాత్రకు తెలుగు నటుడు సునీల్ ని ఎంపిక చేసారు. తాను రాసుకున్న పాత్రకు సునీల్ అయితేనే న్యాయం చేస్తాడని భావించి ఆయన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. తెలుగు మార్కెట్ పరంగానూ సునీల్ అయితే వర్కౌట్ అవుతుందన్న కోణం లోనూ అతని ఎంపిక కనిపిస్తుంది. సీతమ్మ కి తోడుగా సునీల్ లాంటి బలమైన పాత్ర దొరికితే! ఇక్కడ మార్కెట్ పరంగా ఇబ్బంది ఉండదు. అదీ ఓ కారణం కావచ్చు. ఇక తమిళ్ లో అంజలి కి ఎలాగూమంచి గుర్తింపు ఉంది. కొన్నేళ్లగా అక్కడే సినిమాలు చేస్తుంది. తెలుగు నటి అయినా తమిళ్లో స్థిరపడిన నటి. జూన్ 9 నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుందిట. ముంబై ..చెన్నై..హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించనున్నట్లు సమాచారం.ఇది సునీల్ కి మంచి అవకాశం. పుష్ప తర్వాత సునీల్ కి పెద్ద సినిమా పడలేదు. పెద్ద సినిమాల్లో నటించినా చిన్న పాత్రలు మాత్రమే. ఈ నేపథ్యంలో అంజలి సినిమాలో విలన్ రోల్అంటే! మళ్లీ ఫేమస్అవ్వడానికి అవ కాశంఉంది. పైగాకోలీవుడ్ దర్శకుడి సినిమాకాబట్టిపాత్రలో విషయం ఉంటుందని చెప్పొచ్చు. సక్సెస్ అయితే సునీల్ కటౌట్ కి తమిళ్ లో మంచి అవకాశాలు వస్తాయి. ఈ తరహా కటౌట్ లు అక్కడ ఫెయిలైంది లేదు. మంచి సక్సెస్ రేటుంది. తమిళ తంబీలు సునీల్ తరహా టైమింగ్ కి బాగా కనెక్ట్ అవ్వడానికి అవకాశం ఉంది.

# సారా అలీఖాన్ రెడ్ కార్పెట్ కోరిక ఇది



*బాలీవుడ్ యంగ్ బ్యూటీ సారా అలీఖాన్ బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. 'గ్యాస్ లైట్'..'జర హట్ కే జర బచ్ కే'..'యే వతన్ మేరా వతన్' లాంటి విజయాలతో రెట్టింపు ఉత్సాహంలో కనిపిస్తుంది. టాలీవుడ్ లో మంచి అవకాశం ఎదురుచూస్తుంది.*
*ఆ ఛాన్స్ వస్తే రెక్కలు కట్టుకుని వాలిపోవాల ని చూస్తుంది. జాన్వీకపూర్..అలియా భట్.. కియారా అద్వాణీ లాంటి భామలు తెరంగేట్రం చేయడంతో ! ఆ ఛాన్స్ తనకెప్పుడో వస్తుందా? అని ఎదురుచూస్తుంది. ఇక బ్యూటీ ఇటీవలే కేన్స్ చిత్రోత్సవాల్లోనూ తళుక్కున మెరిసిన సంగతి తెలిసిందే. రెడ్ కార్పెట్ పై వాక్ చేసి కుర్రకారు హృదయాల్ని దోచేసింది. స్టార్ హీరోయిన్ కాక ముందే ఆరకంగా అరుదైన అవకాశం అందుకుంది. తాజాగా కేన్స్ నుంచి తిరిగొచ్చిన అమ్మడు తన అనుభవాల్ని పంచుకుంది. 'ప్రతీ దేశానికి ఒక ప్రత్యేకమైన సంస్కృతి ..సంప్రదాయా లుంటాయి.*
*ఈ విషయం అందరికీ తెలిసిందే అయినా! చిత్రోత్సవాల్లో ప్రత్యేకంగా గమనించా. నేను అక్కడ సౌదీ అరేబియా..ఈజిప్ట్. లెబనాన్...ప్యారిస్ లకు చెందిన నటీనటులతో చాలా విషయాలపై చర్చించా. వాళ్ల ద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలిసాయి. వాళ్లు ఎంత అప్ డేట్ గా ఉంటారన్నది నాకు అప్పుడే అర్ధమైంది. నాకెంతో ఇష్టమైన హాలీవుడ్ స్టార్ లియోనార్డో డికాప్రియోని కలిసా. సంస్కృతులు ..ప్రాంతాలు వేరైనా? అందరిలో నేను గమనించిన విషయం ఏంటంటే? వాళ్లందరికీ సినిమా అంటే వల్లమాలిన అభిమానం. సినిమా కోసం ఏదైనా చేయాలనే పట్టుదల వాళ్లలో కనిపించింది.*

# ఉస్తాద్ భగత్ సింగ్.. పూనకాలు తెచ్చే డైలాగ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ ప్రస్తుతం ప్రొడక్షన్ దశలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ కోసం హరీష్ శంకర్ కూడా రెండేళ్ళ నుంచి వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా రెండు షెడ్యూల్స్ ని కంప్లీట్ చేశారు. ఇక హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ అంటే అందరికి గబ్బర్ సింగ్ గుర్తుకొస్తుంది. ఆ మూవీ దబాంగ్ రీమేక్ గా తెరకెక్కిన కూడా ఒరిజినల్ కంటే పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. రీమేక్ సినిమా అయిన కూడా తన బ్రాండ్ చూపించడం హరీష్ శంకర్ స్టైల్. ఆయన చివరిగా చేసిన గద్దలకొండ గణేష్ కూడా తమిళ్ హిట్ మూవీ జిగార్తాండకి రీమేక్. అయిన ఒరిజినల్ స్టోరీ లైన్ మాత్రమే తీసుకొని పెర్ఫెక్ట్ ఎలివేషన్ తో మూవీ చేసి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు.వరుణ్ తేజ్ కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అంటే గద్దలకొండ గణేష్ అని చెప్పాలి. ఇదిలా ఉంటే హరీష్ శంకర్ కి పవన్ కళ్యాణ్ అంటే విపరీతమైన పిచ్చి. తనని ఎలా అయితే ఫ్యాన్స్ చూడాలని కోరుకుంటారో అలా సిల్వర్ స్క్రీన్ పై చూపిస్తాడు. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ లో కూడా అదే స్థాయిలో ప్రెజెంట్ చేస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్ తో సినిమా ఎలా ఉండబో తోంది క్లారిటీ ఇచ్చేశాడు.
మరోసారి పవర్ స్టార్ అభిమాను లకి పూనకాలు గ్యారెంటీ అని గ్లింప్స్ తోనే స్పష్టం అయిపో యింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబంధించి డైలాగ్ అంటూ ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతో ంది. నువ్వేమన్నా గాంధీవ లేక భగత్ సింగ్ వా అంటే గాంధీ భగత్ సింగ్ కాదురా అంతకు మించి భగవంతుడిని అంటూ చెప్పే డైలాగ్స్ ఫ్యాన్స్ కి గూస్ బాంబ్స్ తెప్పిస్తుం దని ప్రచారం నడుస్తోంది.అయితే ఈ డైలాగ్ ఉస్తాద్ మూవీ లోంది కాదని కొందరి వాదన. అయిన కాకున్నా కచ్చితంగా సినిమాలో పవర్ ఫుల్ డైలాగ్స్ మాత్రం పేలడం పక్కా అనే మాట వినిపిస్తోంది. రాజకీయాలకి యాప్ట్ అయ్యే విధంగా కొన్ని ఇంటెన్సివ్ డైలాగ్స్ ని హరీష్ శంకర్ రాసారనే ప్రచారం నడుస్తోంది. మరి ఈ డైలాగ్స్ ఎలా ఉంటాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com